


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 03-10-2019 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 21 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## జాతీయోద్యమ స్ఫూర్తికావాలి

- ఘనంగా మహాత్ముడి 150వ జయంతి..
- రాజ్‌ఘాట్ వద్ద ప్రముఖుల నివాళి
- విజయ్‌ఘాట్ వద్ద లాల్ బహదూర్ శాస్త్రికి నివాళి



న్యూఢిల్లీ : దక్షిణాఫ్రికాలో జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన గాంధీజీ.. తర్వాత స్వదేశానికి వచ్చి జాతీయోద్యమాన్ని ముందుండి నడిపించారు. పంజాబ్ ప్రాంతంలో 1872 లో బాబా రామ్ సింగ్ కూకా ఉద్యమ స్ఫూర్తితో సత్యాగ్రహాన్ని ప్రారంభించారు. జాతిపిత మహాత్మా గాంధీ 150వ జయంతి వేడుకలు యావత్తు భారతావనిలో ఘనంగా జరుగుతున్నాయి. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చూపిన మార్గం, సేవలు, ఆశయాలను స్మరించుకుంటున్నారు. ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద గాంధీకి ప్రధాని నరేంద్ర మోదీ ఘనంగా నివాళులర్పించారు. నేడు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కూడా కావడంతో విజయ్‌ఘాట్ వద్ద ఆయనకు మోదీ శ్రద్ధాంజలి ఘటించారు. ఇక, పలువురు రాజకీయ ప్రముఖులు సైతం మహాత్మునికి నివాళులర్పించారు. జాతిపితకు నివాళులర్పించిన వారిలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేత అనిల్ శాస్త్రి, బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు జేపీ.నడ్డా తదితరులు ఉన్నారు. సత్యం, అహింసలే ప్రధాన ఆయుధాలుగా చేసుకుని రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారు. స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ శకం ప్రారంభమయ్యాక ఉద్యమం కొత్త పుంతలు తొక్కింది. లాలా లజపతిరాయ్, బాలగంగాధర తిలక్, బిపిన్ చంద్ర పాల్, (లాల్ బాల్ పాల్) విదేశీవస్తు బహిష్కరణ, సమ్మె, స్వావలంబన మొదలైన పద్ధతులను అవలంబిస్తే, అరబిందో ఘోష్ వంటివారు తీవ్రవాద మార్గాలను అనుసరించారు. జాతీయోద్యమ తొలి దశలో సాయుధ విప్లవ పోరాటాలు ప్రారంభమయ్యాయి. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో తరువాయి 2లో..

### గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపం

# గ్రామ సచివాలయం

- గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఇదే
- సచివాలయ ఉద్యోగులందరికీ స్మార్ట్‌ఫోన్‌లు
- 4 లక్షల ఉద్యోగాలు కల్పన ఓ అద్భుత చరిత్ర
- తూర్పుగోదావరి జిల్లా కరపలో
  గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన సీఎం జగన్



తూర్పు గోదావరి: గ్రామ సచివాలయాల ద్వారా జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం నెరవేరుతోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాలను గాంధీ జయంతి సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కరపలో బుధవారం ప్రారంభించిన విషయం తెలిసిందే. అంతకు ముందు ముఖ్యమంత్రి గ్రామ సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం వైఎస్ జగన్ ప్రసంగించారు. గాంధీ జయంతి రోజున ఆయన సేవలను స్మరించుకోవాలన్నారు. అవినీతిరహిత పాలనే లక్ష్యంగా చేసిన గొప్ప ప్రయత్నమే సచివాలయ వ్యవస్థ అని సీఎం స్పష్టం చేశారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రతి గ్రామంలో 10శాశ్వత ఉద్యోగాలు కల్పించామన్నారు. ప్రతి రెండువేల మంది జనాభాకు ఒక సచివాలయంను ఏర్పాటు చేసినట్లు సీఎం వివరించారు. సచివాలయ ఉద్యోగులందరికీ స్మార్ట్‌ఫోన్‌లు అందిస్తామని సీఎం ప్రకటించారు. అలాగే ప్రతి 50 ఇళ్లకు అదనంగా ఒక వాలంటీర్‌ను నియమించామన్నారు. సభలో సీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే 4 లక్షల ఉద్యోగాలు కల్పించిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదు. 1,34,978 మందికి శాశ్వత ఉద్యోగాల కల్పన రికార్డ్. ఇకపై గ్రామల్లోనే 500కుపైగా ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రానున్నాయి. 2020 జనవరి 1 నాటికి గ్రామ సచివాలయాల్లో పూర్తి సేవలు అందుబాటులోకి రానున్నాయి. వీటి ద్వారానే రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందిస్తాం. తరువాయి 2లో..

## 40 ఏళ్ల అనుభవంతో గ్రామ వ్యవస్థను నిర్వీర్యం చేశారు

- సీఎంను వేలెత్తిచూపే అర్హతలేదు
- శ్రీకాకుళం ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనను వేలెత్తి చూపే అర్హత చంద్రబాబు నాయుడుకి లేదని శ్రీకాకుళం ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 40 ఏళ్ల అనుభవంతో చంద్రబాబు నాయుడు గ్రామ వ్యవస్థతో పాటు ఆర్థిక వనరులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. బ్రోకర్లతో జన్మభూమి కమిటీలు వేసి ప్రజల మధ్య రాజకీయ వైషమ్యాలను పెంచి పోషించారని ఆరోపించారు. రాష్ట్రంలో రూ. 24వేల కోట్లు బకాయిలు పెట్టి బొగ్గులేకుండా చేశారని మండిపడ్డారు. చంద్రబాబు విధానాల వల్లే ప్రస్తుతం ప్రజలు కరెంట్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధర్మాన ఆరోపించారు.

## గాంధీ సిద్ధాంతాలు స్ఫూర్తిదాయకం

### అహింసావాదులకు అవి అర్థంకావు .. సోనియా గాంధీ



న్యూఢిల్లీ : కుట్రపూరిత రాజకీయాలు చేసే వారు మహాత్మా గాంధీ సిద్ధాంతాలైన శాంతి, అహింస గురించి ఎన్నటికీ అర్థం చేసుకోలేరని కాంగ్రెస్ పార్టీ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియా గాంధీ అన్నారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ 150వ జయంతి సందర్భంగా బుధవారం రాజ్‌ఘాట్ వద్ద సోనియా బాపూజీకి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... గత ఐదేళ్లుగా దేశంలో చోటుచేసుకుంటున్న పరిణామాలకు గాంధీ ఆత్మ ఎంతగానో క్షోభించి ఉంటుందని మోదీ సర్కారుపై విమర్శలు ఎక్కుపెట్టారు. తమను తాము గొప్పవాళ్లుగా భావించుకునే వ్యక్తులు.. దేశం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను ఏనాటికీ అర్థంచేసుకోలేరని విమర్శించారు. ఇండియా, గాంధీ పర్యాయ పదాలు. అయితే కొంతమంది మాత్రం ఆరెస్సెస్, భారత్ పర్యాయపదాలు అని ప్రచారం చేసే పనిలో పడ్డారు. నయవంచక రాజకీయాలు చేస్తున్నారు. శాంతి, అహింస అన్న మాటలు వాళ్లకు ఎన్నటికీ అర్థం కావు అని బీజేపీ మాతృ సంస్థ ఆరెస్సెస్‌పై సోనియా విమర్శల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా గాంధీ సిద్ధాంతాలను, ఆదర్శాలను ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఆచరించాలని సోనియా విజ్ఞప్తి చేశారు. కాగా కాంగ్రెస్ పార్టీ నేత ప్రియాంక గాంధీ వాద్రా కూడా సోనియాతో పాటు రాజ్‌ఘాట్‌ను సందర్శించారు. ఆమె మాట్లాడుతూ.. సత్యనిష్ఠతో ఉండమని.. సత్యమార్గంలో నడవాలని తరువాయి 2లో..

## గ్రామ పాలనలో నూతన శకం ప్రారంభం



పశ్చిమ గోదావరి : మన జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన నాంది పలికిందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా చాగల్లు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాన్ని బుధవారం ఆమె తరువాయి 2లో..




## గ్రామ సచివాలయాలతో ప్రజల వద్దకు నవరత్నాలు

- గాంధీజి 150వ జయంతి నాడు గ్రామ స్వరాజ్యానికి శ్రీకారం
- నాలుగు నెలల్లో 4 లక్షల ఉద్యోగాలు
- సంక్షేమం - అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం
- ప్రజల ఇంటి వద్దకే అన్ని సేవలు
- గాంధీజి స్వప్నం - జగనన్న సంకల్పం
- అవినీతికి తావులేని పారదర్శక ఎంపికతో ఉద్యోగాలు
- ఎంపికైన అభ్యర్థులతోనే సభావేదికపై ఉద్ఘాటన
- రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ





విశాఖపట్నం: రాష్ట్రంలోని గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలవద్దకు నవరత్నాల అమలుకు ముఖ్యమంత్రి వై.యస్ జగన్ లక్ష్యంగా రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధిశాఖమాత్యులు బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. జివియంసి నాలుగవ జోన్ 38వ వార్డు ఏ.యస్.ఆర్.నగర్ వార్డు సచివాలయాన్ని బుధవారం రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధిశాఖమాత్యులు బొత్స సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజి 150వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ గ్రామ స్వరాజ్యానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. దేశం, రాష్ట్రాల చరిత్రలో కనీవినిఎరుగని విదంగా 4 నెలల పాలనలోనే 4 లక్షల ఉద్యోగాలు కల్పించడం నభూతో నభవిష్యత్‌గా తరువాయి 2లో..

### ఉద్యోగ భద్రత తద్వారా

# జీవన ప్రమాణాల పెంపు

**అదే ప్రభుత్వ లక్ష్యం గ్రామ సచివాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ**



చోడవరం: దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఏర్పడిన నాలుగు నెలలోనే 4 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని, యువతకు ఉద్యోగ భద్రత కల్పించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. మండలంలోని గోవాడ మేజర్ పంచాయతి గ్రామ సచివాలయాన్ని అనకాపల్లి ఎం.పీ భీశెట్టి సత్యవతితతో కలసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు పాలన అందించేందుకు గ్రామ సచివాలయం, వాలెంటీరు ఉద్యోగాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హతకలిగిన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు.

అనంతరం ఎం.పీ, భీశెట్టి సత్యవతి మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా ఎలాంటి సమస్యలు ఉన్నా72 గంటలలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. సుస్థిర అభివృద్ధి, విద్య, ఉద్యోగ అవకాశాలు, మహిళా స్వయం సంవృద్ధి, మౌళిక సదుపాయాలు కల్పణ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, గోవాడ, అంభేరుపురం గ్రామాల అభివృద్ధికి తమవంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు.

అనంతరం ఎం.పీ, ఎం.ఎల్.ఏలకు స్థానిక నాయకులు ఏడువాక సత్యారావు, తదితరులు గజమాల, శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ, మండల ఇన్‌చార్జి అధికారులు, ఎం.పీడీవో దుర్గాశ్యామ్ సుందర్, తహసీల్దారు రవి కుమార్, ఈవో పిఆర్‌డి బి.ఛైతన్య, ఐ.సి.డి.ఎస్.సీడీపివో మంగతాయారు, గవరవరం పి.హెచ్.సి వైధ్యాధికారిణి దమయంతి, పప్పల రమణమూర్తి, వై.సి.పి మండల పార్టీ అధ్యక్షులు పల్లా నరసింగరావు, టౌన్ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు,అల్లం రామ అప్పారావు, బెహరా వెంకట సత్యారావు పినబోయిన అప్పారావు యాదవ్, బొడ్డేడ సూర్యనారాయణ, ఓరుగంటి నెహ్రు, పి.ఎస్.నాయుడు, బేరా నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆప్పన్నను దర్శించుకున్న మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాస్



సింహాచలం : సింహగిరిపై వేంచేసి ఉన్న సింహాద్రి అప్పన్నని బుధవారం నాడు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. సింహగిరి చేరుకున్న వీరికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం వెంకటేస్వరరావు ఘనస్వాగతం పలికారు. అర్చకస్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు.

కప్పస్థంభం ఆలింగనం అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట 72వ వార్డు వైకాపా అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు, నడింపల్లి ఆంజనేయ రాజు గంట్ల కిరణ్, ఎర్ర వరంబాబు, కర్రి సత్తిబాబు, దాసరి కనకరాజు, రచ్చ ఆనంద్ వర్మ కిషోర్ రెడ్డి మంథా కళిబాబు ఇతర వైసీపీ నాయకులు అయనవెంట ఉన్నారు.

### ఉద్యోగ భద్రత తద్వారా

# జీవన ప్రమాణాల పెంపు

**అదే ప్రభుత్వ లక్ష్యం**

**గ్రామ సచివాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ**



చోడవరం : దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఏర్పడిన నాలుగు నెలలోనే 4 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని, యువతకు ఉద్యోగ భద్రత కల్పించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. మండలంలోని గోవాడ మేజర్ పంచాయతి గ్రామ సచివాలయాన్ని అనకాపల్లి ఎం.పీ భీశెట్టి సత్యవతితతో కలసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు పాలన అందించేందుకు గ్రామ సచివాలయం, వాలెంటీరు ఉద్యోగాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హతకలిగిన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు.

అనంతరం ఎం.పీ, భీశెట్టి సత్యవతి మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా ఎలాంటి సమస్యలు ఉన్నా72 గంటలలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. సుస్థిర అభివృద్ధి, విద్య, ఉద్యోగ అవకాశాలు, మహిళా స్వయం సంవృద్ధి, మౌళిక సదుపాయాలు కల్పణ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, గోవాడ, అంభేరుపురం గ్రామాల అభివృద్ధికి తమవంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు.

అనంతరం ఎం.పీ, ఎం.ఎల్.ఏలకు స్థానిక నాయకులు ఏడువాక సత్యారావు, తదితరులు గజమాల, శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ, మండల ఇన్‌చార్జి అధికారులు, ఎం.పీడీవో దుర్గాశ్యామ్ సుందర్, తహసీల్దారు రవి కుమార్, ఈవో పిఆర్‌డి బి.ఛైతన్య, ఐ.సి.డి.ఎస్.సీడీపివో మంగతాయారు, గవరవరం పి.హెచ్.సి వైధ్యాధికారిణి దమయంతి, పప్పల రమణమూర్తి, వై.సి.పి మండల పార్టీ అధ్యక్షులు పల్లా నరసింగరావు, టౌన్ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు,అల్లం రామ అప్పారావు, బెహరా వెంకట సత్యారావు పినబోయిన అప్పారావు యాదవ్, బొడ్డేడ సూర్యనారాయణ, ఓరుగంటి నెహ్రు, పి.ఎస్.నాయుడు, బేరా నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

### భవిష్యత్తు పట్ల

## సానుకూల దృక్పథంతో ముందుకు పోవాలి



విశాఖపట్నం : జువినైల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహం విశాఖపట్నం ను గాంధీ జయంతి సందర్భంగా సెంట్రల్ జిఎస్టి అడిషనల్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి ఐఆర్ఎస్ సందర్శించారు. గాంధీ పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి బాలురకు స్వీట్లు, చాక్లెట్లు గురజాడ గారి దేశభక్తి గేయాల పుస్తకాలను పంపిణీ చేశారు, వారితో కలిసి గాంధీ మూవీ వీక్షించారు. వసతి గృహంలో సదుపాయాల గురించి సూపరిండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. అత్యంత సాధారణమైన నేపథ్యం నుండి ఎదిగిన వ్యక్తుల గురించి చెప్పి భవిష్యత్తు పట్ల సానుకూల దృక్పథంతో ముందుకు పోవలసిందిగా బాలురను ప్రోత్సహించారు. కార్యక్రమంలో వసతిగృహం సూపరిండెంట్ వీరయ్య, ఆసరా చారిటబుల్ సొసైటీ ప్రెసిడెంట్ సాహు, బాలవికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరవ ప్రకాశరావు గారు, స్నేహాంజలి ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు వి ఎన్ మూర్తి గారు కూడా పాల్గొన్నారు. బాలురకు డాన్స్, నాటికలు వంటివి నేర్పించడానికి వారు ముందుకు వచ్చారు..

# మధురవాడలో సచివాలయంను ప్రారంభించిన మంత్రి అవంతి



మధురవాడ : గ్రామ సచివాలయాలను మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు, ఇందులో భాగంగా మధురవాడ అయిదవ వార్డు మారికవలస రాజీవ్ గృహ కల్ప కోలనీ వద్ద బుధవారం గ్రామ సచివాలయం ను మంత్రి ప్రారంభించారు, గ్రామ సచివాలయాల ద్వారా ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతిష్టాత్మకంగ తీసుకున్ననిర్ణయంతో రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో గ్రామా సచివాలయాలను ఏర్పాటు చేసారు ఇందులో భాగంగా భీమిలి నియొజక వర్గం శాసనసభ్యుడు రాష్ట్రపర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు, అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ప్రజా క్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తూ నిరుద్యోగం రూపుమాపడానికి, అర్హులైన వారికి సొంత ఇల్లు, వృద్ధాప్య పించన్లు, అందరికీ ఆరోగ్యం, వంటి పథకాలు ద్వారా పేద ప్రజలకు ఎల్లప్పుడు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు, అనంతరం సచివాలయ కార్యదర్శులు గా ఎంపిక అయిన వారకి నియామక పత్రాలను అందజేశారు, కార్యక్రమంలో మంత్రి తోపాటు కొయ్య ప్రసాదరెడ్డి, నగర వైసిపి అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్, 4,5,6,వార్డుల అధ్యక్షులు,కార్యదర్శులు, రూరల్ తహసీల్దార్ ఆర్ నరసింహమూర్తి, జివిఎంసి జోనల్ కమీషనర్ బొడ్డుపల్లి రాము, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా ప్లాగ్‌రన్ ప్రతిజ్ఞ చేయించిన కమిషనర్ డా.జి.సృజన

విశాఖపట్నం :- జాతిపిత మహాత్మా గాంధీజి 150వ జయంతి సందర్భంగా మిసెస్ ఏ.వి.ఎన్ కాలేజి ఎన్.యస్.యస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ సమ్మర్ ఇంటెర్నెషిల్ ప్రోగ్రాం మరియు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్‌మేనేజిమెంట్ లిమిటెడ్ సంస్థలు నిర్వహించాయి. కార్యక్రమం లక్ష్యం పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్‌రహిత సమాజం గా అబిలషించారు. ఈ సందర్భంగా జివియంసి కమిషనర్ డా.జి.సృజన మాట్లాడుతూ ప్లాస్టిక్ ను రెఫ్యూజ్, రెడ్యూస్, రీయూజ్ ద్వారా ప్లాస్టిక్ రహిత విశాఖకు దోహదపడాలని కోరారు. డీటాక్స్ ఇండియా ద్వారా ప్లాస్టిక్ వలన వచ్చే నష్టాల గురించి ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిటాక్స్ ఇండియాపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మిసెస్ ఏ.వి.ఎన్.కళాశాల ఎన్.యస్.యస్ విద్యార్థులు, ఆర్ట్ ఆఫ లివింగ్ స్టేట్ టీచర్స్ కోఆర్డినేటర్ అరుణకుమారి మమరాడ, జివియంసి అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాలాభివృద్ధికే గ్రామ సచివాలయాలు

**యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు )**



అచ్యుతాపురం : గ్రామాలాభివృద్ధికే గ్రామ సచివాలయాలను సి ఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారని యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు ) అన్నారు .బుధవారం ఆయన పూడిమడకలో గ్రామ సచివాలయాలను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు ద్వారా 500 ప్రభుత్వ సేవలను పైగా ప్రజలకు అందుబాటులో ఉంచి అవినీతి లేని పాలన అందించేందుకు సి ఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సచివాలయాలను ఎర్పాటు చేశారన్నారు . ఏపిఐఐసి ప్యాకేజి అర్హులైన వారందరికి అందేలా చర్యలు తీసుకుంటానన్నారు .ఈ కార్యక్రమంలో డీసీసీబి చైర్మన్ యు సుకుమార వర్మ (తేజ ), ఆర్ డి ఓ సీతారామారావు , ఎంపీడీఓ నిర్మలాదేవి , తహసీల్దార్ నారయణరావు , ఈఓఆర్డి మహేష్ వైసిపి నాయకులు దేశంశెట్టి శంకరరావు ,పిన్నం రాజు వాసు ,ద్వారపురెడ్డి బాబ్జి ,గండిబోయిన వెంకట్ ,వాసుపల్లి శ్రీనువాసరావు ,చేపల వెంకటరమణ ,చేపల శ్రీరాములు ,చోడిపల్లి అప్పారావు , మేరుగు అప్పలనాయుడు , పోలవరపు పారునాయుడు , గంగిరి రవి ,సురాడ ధనరాజు తదితరులు పాల్గొన్నారు .

మొదటి పేజీ తరువాయి

## జాతీయోద్యమ స్ఫూర్తికావాలి

భారతీయులు ప్రారంభించిన గద్దర్ పార్టీ సహకారంతో జరిగిన సంఘటిత సిపాయిల తిరుగుబాటు జాతీయోద్యమంలో వచ్చిన మౌలిక మార్పు. అయితే, జాతీయోద్యమం చివరి దశలో జాతీయ కాంగ్రెస్ మహాత్మాగాంధీ నాయకత్వంలో అహింసాయుత మార్గాలలో ఉద్యమించింది. ప్రముఖ విద్యావేత్త రంగీ సింగ్.. మహాత్మా గాంధీని 20వ శతాబ్దంలో అవతరించిన బోధిసత్వునిగా కీర్తించాడు. దేశ స్వాతంత్ర్య సంగ్రామ సారథిగా జనసంద్రాన్ని కదిలించిన మహాత్మ గాంధీ 150వ జయంతి సందర్భంగా నేడు దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జాతిపిత జయంతి ఉత్సవాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

## గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపం గ్రామ సచివాలయం



గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దడమే మా లక్ష్యం. ప్రభుత్వ పథకాలను, పాలనను ప్రతి గడపకు తీసుకెళ్లడం మా ధ్యేయం. గ్రామాల్లో పాలన చాలా అధ్వానంగా ఉంది. గత ప్రభుత్వంలో లంచాలు ఇవ్వనిదే పని జరిగేది కాదు. అలాంటి వ్యవస్థను శాశ్వతంగా రూపుమాపడమే సచివాలయాల కర్తవ్యం.

**25లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు**

గుడిబడి అన్న తేడా లేకుండా ప్రతి గ్రామంలో బెల్టు షాపులను తెరిచిన చరిత్ర గత పాలకులది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే మద్యం అమ్మకాలను 20శాతం తగ్గించాం. ఉగాది నాటికి ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇళ్ల పట్టాలు ఇస్తాం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వసతులను కల్పిస్తాం. ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా మా పాలన సాగుతోంది. రానున్న రోజుల్లో కచ్చితంగా వందశాతం అక్షరాస్యతను సాధిస్తాం. ప్రతి ప్రభుత్వ పథకాలను డోర్‌డెలివరీ చేస్తాం. ఎవరైనా వాలంటీర్లు అవినీతి, పక్షపాతానికి పాల్పడితే 1902కు ఫోన్ చేసి నేరుగా సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చు. అక్టోబర్ 15న వైఎస్సార్ రైతు భరోసా పథకం ప్రారంభిస్తాం. జనవరి 26న అమ్మఒడి కార్యక్రమానికి శ్రీకారం. ఉగాది నాటికి 25లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తాం అని అన్నారు.

**నన్ను ఉద్యోగవంతుడిని చేశారు..**

మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యంలో తాము భాగస్వామ్యులు కావడం ఆనందంగా ఉందని... గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతిరహిత పాలనను అందించేలా తమ వంతు కృషి చేస్తామని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌గా ఎంపికైన సాయి మణికంఠ తెలిపాడు. తండ్రి విద్యకు సహకారం అందించి విద్యావంతుడ్ని చేస్తే... ఆయన తనయుడు జగనన్న సచివాలయ ఉద్యోగం ఇచ్చి... ఉద్యోగవంతుడిని చేశారు. దేశ, రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాలుగు నెలల్లోనే ఇన్నివేల ఉద్యోగాలు ఇచ్చారు. ఉద్యోగులంతా ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నాం. తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 13వేలమందిమి ఎంపిక అయ్యాం. గత మూడేళ్లుగా పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నా. లక్షల ఉద్యోగాలను ఎంతో పారదర్శ కంగా చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే. ఆయన చెప్పిందే చేస్తాను... చేసేదే చెబుతాను అంటూ... మేనిఫెస్టోనే భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా పేర్కొన్నారు. నేను విన్నాను...నేను ఉన్నాను అని వైఎస్ జగన్ ఎలా చెప్పారో..అలాగే సచివాలయ ఉద్యోగులుగా మేము కూడా అలానే పని చేస్తాం.



## గ్రామ సచివాలయాలతో ప్రజల వద్దకు నవరత్నాలు



పేర్కొన్నారు. నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపి ప్రజల ఇంటి వద్దకే అన్ని సేవలు అందించడానికి నిర్ణయించడం ముదావహంగా అభిప్రాయపడ్డారు. జనవరి 1 నుండే పూర్తి స్థాయిలో సచివాలయ సేవలు అందుతాయని వెల్లడించారు. గాంధీజి స్వప్నం-జగనన్న సంకల్పంగా అభిలషించారు. పాద యాత్ర సందర్భంగా తనకు అందిన విషయాలకు శాశ్వత పరిష్కార దిశగా కార్యక్రమాలు రూపకల్పన చేసి ప్రజలకు చేరువ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అవినీతికి తావులేకుండా ఎంతో పారదర్శకతతో ఉద్యోగాలకు ఎంపిక నిర్వహించినట్లు తెలి పారు. అదేవిధంగా ఎంపికైన అభ్యర్థులతో సభా వేదికపై వారి అనుభవాలను తెలుసు కొన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖమాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ, వార్డు వాలమటీర్లు, గ్రామ/వార్డు కార్యదర్శలు ఉత్తమ వ్యక్తి త్వం, సేవాభావంతో విధులు నిర్వర్తించి ప్రభుత్వా నికి మంచి పేరుతేవాలని కోరారు. విశాఖ పార్లమెమట్ సభ్యులు యం.వి.వి సత్యనారాయణ, వి.యం.ఆర్.డి.ఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు అనకాపల్లి శాసనసభ్యులు అమర్‌నాథ్, గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, తదితరులు ప్రసంగించారు. యం.ఏ..యుడి ప్రిన్సిపల్ కార్యదర్శి జె.శ్యామలరావు, మున్సిపల్ కమిషనర్ అండ్ డైరక్టర్ విజయ్‌కుమార్, జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్, జివియంసి కమిషనర్ డా.జి.సృజన తదితరులు ప్రసంగించారు.



## గ్రామ పాలనలో నూతన శకం ప్రారంభం

ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామ పాలనలో నూతన శకం ప్రారంభమైందని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీజీ 150వ జయంతి రోజే.. గ్రామ సచివాయాన్ని ప్రారంభించడం దేశ పౌరురాలిగా తనకు గర్వకారణంగా ఉందని అన్నారు.. జగనన్న పాదయాత్రలో యువత కష్టాలను చూసి తమ ప్రభుత్వం రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలలో భాగంగానే ఈ నియామకాలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నియామకాలతో యువతకు చక్కని బంగారు భవిష్యత్తు ఏర్పడిందని చెప్పుకోవచ్చు అన్నారు. మడమతిప్పని... మాట మార్చని జగనన్నపై ఉద్యోగాలు పొందిన యువత, వారి కుటుంబాలు కూడా అభిమానం పెంచుకున్నట్లుగా.. వారి కళ్ళల్లో ఆనందం చూస్తుంటే తెలుస్తోందని మంత్రి అన్నారు.

## గాంధీ సిద్ధాంతాలు స్ఫూర్తిదాయకం

మహాత్మా గాంధీ బోధించారు. బీజేపీ కూడా బాపూ చెప్పిన బాటలో నడవాల్సిన ఆవశ్యకత ఉంది అని పేర్కొన్నారు. ఇక గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ.. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో లక్నోలో నిర్వహించనున్న పాదయాత్రలో ప్రియాంక గాంధీ పాల్గొననున్నారు.

# గాంధీ అహింసామార్గం ద్వారానే ప్రపంచ శాంతి

## గాంధీ 150వ జయంతి సభలో గీతం ఛాన్సలర్



సాగర్‌నగర్ : వంద సంవత్సరాల క్రిందటి కంటే నేటి ప్రస్తుత యుద్ధ వాతావరణంలోనే గాంధీ అహింసా మార్గానికి అధిక ప్రాధాన్యత ఉందని, గాంధీ మార్గమే ప్రపంచానికి శాంతియుత పరిష్కారాలు చూపగలదని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్‌లో బుధవారం జరిగిన మహాత్మా గాంధీ 150వ జయంతి సభలో ఆయన ప్రసంగించారు. ధర్మాన్ని ఏవిధంగా ఆచరించాలో రామాయణం ప్రభోధిస్తే, యుద్ధం వల్ల కలిగే అనర్ధాలను మహభారతం తెలియజెప్పిందన్నారు. గాంధీ మార్గం సత్యం, ధర్మం, అహింసలపై ఆధారపడిందని, ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపగలిగిన శక్తి గాంధీ మార్గానికి ఉందని ప్రొఫెసర్ రామకృష్ణారావు పేర్కొన్నారు.

గీతం అద్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ విలువలు క్షీణిస్తున్న ప్రస్తుత సమాజంలో ప్రతీ భారతీయుడు గాంధీ నిజమైన వారసుడిగా తమను ప్రకటించుకోవాలంటే మానసికంగా పారదర్మకతతో వ్యవహరించా లన్నారు. సామాజిక మాద్యమాల ద్వారా సమాజంలో అశాంతిని సృష్టించడం, హింసను ప్రేరేపించడం నేడు అధికమవుతోందన్నారు. గాంధీ చూపిన సత్యం, ధర్మం, అహింసను మనస్ఫూర్తిగా ఆచరింస్తే సమాజంలో విలువలు పెరుగుతాయని పేర్కొన్నారు.

గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ గాంధీ మార్గం నేడు ప్రపంచానికి అనుసరణీయంగా మారిందన్నారు. స్వరాజ్యం, స్వదేశీ అనే గాంధీ నినాదాలు భారతదేశాన్ని బలమైన శక్తిగా మార్చగలిగిన మార్గాలని వైస్ ఛాన్సలర్ పేర్కొన్నారు. గాంధీ మ్యూజియం, గాంధీ సమితి మాజీ డైరక్టర్ డాక్టర్ సవితా సింగ్ మాట్లాడుతూ గాంధీ కలలుకన్న స్వరాజ్యాన్ని ఇంకా మనం సాధించలేదని ముఖ్యంగా ప్రభుత్వాలు గాంధీ మార్గాన్ని ఆచరించడంలో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని అభిప్రాయపడ్డారు. నిజానికి అక్టోబర్ 2వ తేదీని అంతర్జాతీయ అహింసాదినోత్సవంగా ఐక్యరాజ్య సమితిలో ప్రకటించినప్పటికీ తరవాత కాలంలో భారత్ సహ అన్ని దేశాలు ఆవిషయాన్ని మరచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

గాంధీ 150వ జయంతి ఉత్సవాల సందర్బంగా స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాగం గా మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. కార్యక్రమంలో గీతం హైదరాబాద్ ప్రాంగణం ప్రో- వైస్ ఛాన్సలర్ ప్రొఫె సర్ ఎన్.శివప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ, వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# హింసను వీడండి.. అహింసావాదాన్ని పెంచండి

- సమాజంలో శాంతిని స్థాపించండి
- సబ్ జైలులో సీనియర్ సివిల్ జడ్జి పి.ఆర్.రాజీవ్



చోడవరంః సమాజంలోని మంచిని నింపేందుకు ప్రతి ఒక్కరు హింసను వీడి గాంధీజీ చూపిన మార్గంలో అహింసావాదాన్ని అలవరచుకుని పరివర్తన చెందాలన్నారు. చోడవరం కోర్టు సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ పి.ఆర్.రాజీవ్ అన్నారు. మహాత్మాగాంధీ 150వ జయంతి కార్యక్రమాన్ని చోడవరం సబ్ జైలులలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా చోడవరం కోర్టు సీనియర్ జడ్జితో పాటు జూనియర్ సివిల్ జడ్జి ఎ.కృష్ణ ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.శ్రీనివాస్ పాల్గొన్నారు. ముందుగా సబ్ జైల్ ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జైలును పరిశీలించి ఖైదీలకు అందుతున్న సేవలపై ఆరాతీశారు. అలాగే న్యాయసేవాధికార సంస్థద్వారా ఉచితంగా అందించే సేవలను ఖైదీలకు వివరించారు. శిక్ష పడిన వారు కుంగి పోకుండా న్యాయ సహాయం నోటి మాటద్వారా ఉచిత సేవలు పొందవచ్చని వివరించారు. క్షణికావేశంలో తప్పులు చేసిన తప్పులు సరిదిద్దు కోవాలని, భవిష్యత్తులో తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు ఎం.ఎస్.నాయుడు, జైలర్ జి.రామునాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అక్రమ నిర్బంధనను ఖండిస్తున్నాం



విశాఖ సిటీః రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి విశాఖ వస్తున్న సందర్భంగా ఇసుక సరఫరా, ఇసుక ధరలపై మెమొరాండం ఇస్తామన్నందుకు సిపి(ఐ)ఎం నాయకులు బలివాడ వెంకటరావు, జి.అప్పలరాజు, పి.అనసూయ, అప్పలనాయుడులను పెందుర్తి పోలీసులు అక్రమంగా పోలీస్ స్టేషన్‌లో నిర్బందించారు. ఇది మానవ హక్కుల ఉల్లంఘన. ఈ దుర్మార్ఘ చర్యలను సిపిఎం గ్రేటర్ విశాఖ నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది.

విశాఖ నగరంలో ఇసుక లేకపోవడం మన లక్షమంది కార్మికులకు గత 4 నెలల నుండి ఉపాధి లేక కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే ఇసుక సరఫరా చేయాలని ఇసుక ధరలు తగ్గించాలని కోరారు.. సీఎం విశాఖ వస్తున్న సందర్భంగా పెందుర్తి పోలీసులు జి.అప్పలరాజు, అప్పలనాయడుల ఇంటికి వెళ్ళి బలవంతంగా పోలీసు స్టేషన్‌కి తీసుకెళ్ళారు. ఆ తరువాత బి.వెంకటరావు, అనసూయలను స్టేషన్‌లో నిర్బందించారు.

వైఎస్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది తగని పని. చట్టాన్ని ఉల్లంఘించి, పౌరహక్కులను, స్వేచ్ఛను భంగపరచి నిరంకుశ చర్యలకు పోలీసులు పాల్పడటం దుర్మార్గం. తక్షణమే నాయకులను భేషరుతుగా విడుదల చేయాలి. చట్టాల్ని ఉల్లంఘించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. భవిష్యత్‌లో ఇటువంటి దుర్మార్గ చర్యలకు పాల్పడవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని సిపిఎం గ్రేటర్ విశాఖ నగర కమిటీ డిమాండ్ చేసింది.

# గాంధీజి, లాల్ బహదూర్ శాస్త్రిలకు ఘణనివాళి

## - కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం : జాతిపిత మహాత్మా గాంధీజి 150వ జయంతి, దివంగత మాజి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జివియంసి కమిషనర్ డా.జి.సృజన ఘణంగా నివాళులర్పించారు. జివియంసి కార్యాలయం ఎదురుగాను గాంధీజి, లాల్ బహుదూర్ శాస్త్రిల విగ్రహాలకు పూలమాలలతో బుధవారం నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రిల సేవలను కొనియాడి స్మరించుకొన్నారు. నివాళు లర్పించినవారిలో అదనపు కమిషనర్ 2 మరియు 3 ఆర్.సోమన్నారాయణ, వి.సన్యాసిరావు, జెడి సత్యనారాయణ, చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, సిసిపి విద్యుల్లత, యుసిడి పి.డి వై.శ్రీనివాసరావు, అందరు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయలతో స్వచ్ఛమైన పాలన : మంత్రి అవంతి శ్రీనివాసరావు



భీమునిపట్నం: గ్రామ వార్డు సచివాలయాలు ఏర్పాటుతో రాష్ట్రంలో స్వచ్ఛమైన పాలన అందరికీ అందుబాటులోకి వస్తుందని పర్యాటక యువజన క్రీడల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు పేర్కొన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా ఆయన జీవీఎంసీ పరిధిలోని మారికవలసలో వార్డు సచివాలయాన్ని, ఆనందపురం మండలం గంభీరం గ్రామం, భీమిలి రూరల్ చేపల ఉప్పాడలో గ్రామ సచివాలయంని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్యం రావాలంటే యువత గాంధీ ఆశయాలను ఆచరించాలి అన్నారు. ప్రభుత్వం వచ్చిన కొద్ది నెలల్లోనే బడుగు బలహీన వర్గాలకు మేలు చేకూర్చి వారి అభ్యున్నతికి అవసరమైన చట్టాలను తీసుకు వచ్చామన్నారు అమ్మవడి, కర్మాగారాల్లో స్థానికులకు ఉద్యోగాలు, ఆటో డ్రైవర్లకు పదివేలు కానుక మొదలైనవి చేపట్టామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు, సేవలను పూర్తిగా తమ గ్రామంలోనే సచివాలయంలో పొందవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ 150 వ జయంతి సందర్భంగా సచివాలయాలు ప్రారంభమయ్యాయని అన్నారు వీటిలో అన్ని ప్రభుత్వశాఖల సేవలు లభిస్తాయని తెలిపారు. డిసెంబర్ నెల నాటికి వాటిలో పూర్తి మౌలిక సదుపాయాలు సమకూర్చుతా మన్నారు. సచివాలయం ఉద్యోగాలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగాయని తెలిపారు. జాయింట్ కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయంలో 72 గంటలలో సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి కృష్ణకుమారి, జిల్లా పరిషత్ సీఈవో రమణ మూర్తి, డిఆర్డిఎ పిడి విశ్వేశ్వరరావు వైసిపి నాయుకు లు కార్యకర్తలు పాల్గొన్నారు

# వాడ వాడల మహాత్ముని జయంతి వేడుకలు



మధురవాడ : జాతి పితా మహాత్మా గాంధీ 150వ జయంతి వేడుకలు మధురవాడ పరిసర ప్రాంతాల్లో ఘనంగా గరుపుకొన్నారు, చంద్రంపాలెం బాపూజీ కళామందిర్లో వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .

ఈ కార్యక్రమములో పోతిన వరం, పిళ్లా కృష్ణమూర్తిపాత్రుడు, పిళ్లా సూరిబాబు, పిళ్లా కృష్ణంనాయుడు, పిళ్లా లక్ష్మణ, జగుపిల్లి నరేష్, పిళ్లామధు పాత్రుడు, పోతిన పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు అలాగే పీఎంపాలెం ఆర్ ఎచ్ కాలనీ యూత్ ఆద్వర్యంలో గ్రామంలో యువత స్వచ్ఛ్ భారత్ నిర్వహించారు. కొమ్మాది గ్రామంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని విశాఖపట్నం స్పోర్ట్స్ అధారిటీ వారి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి అక్కడనుంచి కొమ్మాది స్పోర్ట్స్ మినీ స్టేడియం వరకు ర్యాలీగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డిస్టిక్ చీఫ్ కోచ్ జాన్ గాలియటు అతలిటిక్ కోచ్ వైకుంతం, హాకీ కోచ్ అప్పారావు, ఫుట్ బాల్ కోచ్ మహమ్మద్, వైఎస్ఆర్ సీపీ నాయకులూ తదితరులు పాల్గొన్నారు అలాగే పీఎంపాలెం కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వారణాసి నగేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి వృద్దులకు, పేదలకు పళ్ళు, బట్టలు పంపిణీచేశారు. వనిత వాకర్స్ క్లబ్ సభ్యులు విశాఖ నగరపాలక సంస్థ నిరాశ్రయాల వసతి గృహంలో నిత్యావసర వస్తువులతో పాటు మధ్యన భోజనం ఏర్పాటు చేసారు కార్యక్రంలో అధ్యక్షురాలు విజయలక్ష్మి, డి. రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖపట్నం

## - రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖమాత్యులు ముత్తంశెట్టి






విశాఖపట్నం : పరిశుభ్రత ఎక్కడ ఉంటుందో, దేవతలు అక్కడ నివశిస్తారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులశాఖమాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ పేర్కోన్నారు. గాంధీజి 150వ జయంతి సందర్భంగా వి.యం.ఆర్.డి.ఏ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వేస్ట్ శ్రమదానం కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ వేస్ట్ శ్రమదానం కోసం చేతులు కలుపుదాం- స్వచ్ఛ విశాఖ - స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ ను ం ా ా ం ది ం చా ల ని పిలుపునిచ్చారు. ఒకసారికి మాత్రమే వినియోగించగల ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, గ్లాసులు, వాటర్ బాటిల్స్ తదితర ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి చెప్పాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని హితవు పలికారు. హెచ్.పి.సి.ఎల్, జివియంసిలు సెప్టెంబరు 7 నుండి అక్టోబరు 27 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హీసేవ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్ వేస్ట్ శ్రమదానంకు ప్రజలు భాగస్వాములై స్వచ్ఛ భారత్ కు అందరం నాంది పలకాలని పేర్కోన్నారు.

జివియంసి కమిషనర్ డా.జి.సృజన మాట్లాడుతూ ప్లాస్టిక్ శ్రమదానం ద్వారా ప్లాస్టిక్ రహిత సమాజంకు అంకితంకావాలని అందరం పర్యావరణ హితం కోసం పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం పూర్వ అలవాట్లను మరల ప్రకృతి తో కొనసాగాలని పేర్కోన్నారు. మానవాళి సంక్షేమం కోసం జీవన విధానం నుండి ప్లాస్టిక్‌ను తీసివేయాలని సూచించారు. ప్లాస్టిక్ అలవాటును క్రమంగా మార్చుకోవాలని పేర్కోన్నారు. హెచ్.పి.సి.ఎల్ ఏ.పి.ఫెర్వాజ్, స్వచ్ఛ అంబాసిడర్లు, ధ్యాన్ ఫౌండేషన్ తదితర సంస్థలు నిర్వహిస్తున్న స్వచ్ఛ విశాఖ కార్యక్రమానికి దోహదపడుతున్నాయని అభిలషించారు.

స్వచ్ఛ అంబాసిడర్స్ అసోసియేషన్ కన్వీనర్ ప్రొఫెసర్ వి.బాలమోహన్‌దాస్, ఏ.పి ఫెర్వాజ్ సంస్థ కార్యదర్శి మూర్తిలు స్వచ్ఛ విశాఖ- ప్లాస్టిక్ రహిత విశాఖకు దోహదపడాలని కోరారు. తొలుత జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞను హెచ్.పి.సి.ఎల్ హెచ్.ఆర్ .మేనేజర్ కాళీప్రసాద్ చేయించారు. తొలుత ఏర్పాటు చేసిన స్టాళ్ళను రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి ముత్తంశెట్టి, యం.ఎల్.సి మాధవ్, సిడియంఏ విజయకుమార్, కమిషనర్ డా.జి.సృజన తదితరులు సందర్శించారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఆసుపత్రులు, కళాశాలలకు మున్సిపల్ పరిపాలన కమిషనర్ డైరక్టర్ విజయకుమార్, తదితరులు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అందరు స్వచ్ఛ అంబాసిడర్స్, జివియంసి అధికారులు, తదితరులు పాల్గోన్నారు.






# విజయభాను సంపాదకీయం

## భారత స్వాతంత్ర్యోద్యమానికి దిక్సూచి గాంధీ

ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని చాటడమే కాదు, ఆచరణ సాధ్యమని నిరూపించిన అసామాన్యుడు, మహాత్మా గాంధీ నూటా యాభయవ జయంతి . భారత స్వాతంత్ర్యోద్యమానికి దిక్సూచిగానే కాకుండా అహింసా ప్రవక్తగా ప్రపంచం నేడు ఆయనను గౌరవించుకుంటున్నది. సత్యాగ్రహాన్ని ప్రవచించిన మహాత్ముడు తనదైన ప్రయోగాలతో ఉద్యమాన్ని కొత్త దారులు పట్టించారు. జీవితాన్ని అదే రీతిలో నిరాడంబరంగా మలుచుకున్నారు. హిట్లర్ ముస్సోలినీల వంటి నిరంకుశులు గాంధీ సమకాలీకులు. ఆ కాలం రెండు ప్రపంచ యుద్ధాలను చవిచూసింది. కోట్లాది మంది బలయ్యారు. సమాజాలు ఛిన్నాభిన్నమయ్యాయి. మానవ హననానికి దగ్గరిదారులుగా అణ్వస్త్రాలు పుట్టుకొచ్చాయి. ఈ మృత్యు దేవత విలయ నర్తనం చేస్తున్న బీభత్స యుగంలో ఈ శాంతి మూర్తి అవతరించారు. కంటికి కన్ను అనేదే సిద్ధాంతమైతే ప్రపంచమంతా గుడ్డిదై పోతుందనే కనువిప్పు ప్రపంచానికి కలిగించారు. ప్రపంచవ్యాప్తంగా సాయుధ పోరాటాల ప్రభావం భారతదేశం మీద కూడా పడ్డది. అయినా దేశ ప్రజలు గాంధీ బాటలో నడిచారు, విజయం సాధించారు. మహాత్ముడి సత్యాగ్రహమే ప్రపంచవ్యాప్తంగా మారణాయుధాలను ఎదిరించే వజ్రాయుధంగా మారింది. ఆధునిక సమాజంగా చెప్పుకునే అమెరికా జాతి విద్వేషాలతో అట్టుడికి పోతున్నప్పుడు మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ మరో మహాత్ముడిగా నల్లజాతి ఉద్యమాన్ని నడిపించారు. మహాత్ముడి బోధనల ప్రభావంతోనే జూలియస్ నైరేరి అహింసాయుత ఉద్యమం నడిపి టాంజానియా స్వాతంత్ర్యాన్ని సాధించారు. మయన్మార్‌లో ఆంగ్ సాన్ సూకీ నిరంకుశ వ్యవస్థకు వ్యతిరేకంగా మానవ హక్కుల కోసం ఉద్యమించి విజయం సాధించారు. గాంధేయవాదం అంటే ఒక ఉద్యమ వ్యూహానికి, రాజకీయ సిద్ధాంతానికి పరిమితమైందిగా చూడకూడదు. అదొక నైతిక సూత్రావళి. అదొక జీవన మార్గం. ఆత్మశక్తి ఈ జీవన మార్గానికి ఇంధనం. ఉదాహరణకు శాసనోల్లంఘన చేయడానికి ఎంతో ధైర్యం అవసరం. ప్రభుత్వ అణిచివేతను భరిస్తూ, ప్రతిదాడి చేయకూడని సంయమనాన్ని సంతరించుకోవాలె. గాంధీ బోధనలో భారతీయ ఆత్మ తొణికిసలాడుతుంది. భారతీయ వారసత్వ విలువలు మిణుకుమిణుకుమంటుంటాయి. ఆ నైతిక సూత్రావళి, జీవన శైలిలోనే ఆయన మొత్తం ప్రపంచ సిద్ధాంతాలను ఇమిడ్చారు. సామాజిక, రాజకీయ, ఆర్థికసూత్రాలన్నీ అహింస, సామరస్య జీవనమనే మూల సూత్రాల నుంచి పుట్టుకొచ్చినవే. రామరాజ్యం అంటూనే లౌకికవాదాన్ని, మత సామరస్యాన్ని బోధించారు. బహుళత్వాన్ని గౌరవించాలన్నారు. పరాయిచోటికి వలస వెళ్ళినప్పుడు ఆధిపత్య దృక్పథం ప్రదర్శించకుండా అక్కడి సమాజంతో కలిసిపోవాలని హితవు చెప్పా రు. శ్రమను గౌరవించాలని బోధించారు. అస్పృశ్యతను నిరసించారు. అధికార కేంద్రీకరణ అవినీతికి దారి తీస్తుందన్నారు. ఆయన బోధించిన వికేంద్రీకరణ కూడా పరిపాలనా రంగానికి పరిమితమైంది కాదు. రాజకీయ, ఆర్థిక రంగాలన్నిటికీ విస్తరించినది. ప్రజల స్వేచ్ఛా జీవనంలో ప్రభుత్వ జోక్యం ఉండకపోవడమే ప్రజాస్వామ్య వ్యవస్థ లక్షణమని బోధించారు. గాంధీ ఆర్థిక సిద్ధాంతం సమానత్వాన్ని కోరినప్పటికీ హింసామార్గంలో కాకుండా స్వచ్ఛందంగా జరుగవలసినది. సమకాలీన సామ్యవాద సిద్ధాంతాలకు భిన్నంగా ఆదర్శప్రాయమైన ధర్మకర్తృత్వ విధానాన్ని ప్రతిపాదించారు. ధనికులే నైతికబద్ధులై ధర్మసంస్థలను ఏర్పాటు చేసి తమ అవసరాల మేరకే ధనాన్ని వాడుకోవాలని, మిగతా ధనం సమాజ సంక్షేమానికని సూచించారు. గాంధీ బోధనలు నేటికీ అనుసరణీయమా? కాలం చెల్లిపోయాయా? గాంధీ మార్గం ఆచరణ సాధ్యమా? ఆచరించలేని ఆదర్శవాదమా? గాంధేయవాదం అనగానే ఇటువంటి ప్రశ్నలు తలెత్తడం సహజం. నిజానికి నేటి తరానికి గాంధీ బోధనల అవసరం మరింతగా ఏర్పడ్డది. ఆయన నిరాడంబర జీవనశైలి కూడా ఒక సిద్ధాంతమే. గాంధీ గ్రామ స్వరాజ్యాన్ని, గ్రామ స్వావలంబనను కోరుకున్నారు. సరిహద్దులు లేని వాణిజ్యం పేర పరాధీనత పెరుగుతున్నది. అభివృద్ధి కేంద్రీకరణ అనేక అనర్థాలకు దారితీస్తున్నది. ఈ సమస్యలకు గ్రామ స్వావలంబన ఉత్తమ పరిష్కారం. ఈ ప్రపంచం మానవుడి అవసరాలను తీర్చగలదు కానీ దురాశను తీర్చలేదని గాంధీ ఆనాడే హెచ్చరించారు. అభివృద్ధి పేర ప్రకృతిని నాశనం చేయకూడదన్నారు. వినియోగ సంస్కృతి మానవాళి మనుగడకే ముప్పుగా పరిణమిస్తున్నందున గాంధీ నిరాడంబర జీవన శైలి అనుసరణీయం. రాజకీయాలలో నైతిక విలువలు ఉండాలనే గాంధీ బోధన కూడా భారత్‌తోపాటు ప్రపంచ దేశాలన్నిటికీ వర్తిస్తుంది. ప్రకృతి విధ్వంసం, నగరాలు నరకాలుగా మారడం, కాలుష్యం, అవినీతి, అసమానతలు మొదలైన సమస్యలన్నిటికీ గాంధీ బోధనలలో పరిష్కారం లభిస్తుంది. ఉగ్రవాదం పెచ్చరిల్లిపోతున్నది, యుద్ధ భయం పొంచి ఉన్నది. దేశంలో విద్వేష దాడులు పెరిగిపోతున్నాయి.

## వాలీబాల్ పోటీలను ప్రారంభించిన గొడ్డేటి మహేష్



కొయ్యూరు : మండలంలో శరభన్నపలెం గ్రామం లో కి. శే మాజీ ఎమ్మెల్యే దేముడు నాల్గవ వర్ధంతి సందర్భంగా వాలీబాల్ పోటీలను గొడ్డే టీ మహేష్ ప్రారంబించారు . వాలీబాల్ పోటీలకు పోటీ పడేందుకు 60 టీమ్ లు పాల్గొంటాయి ఆని అన్నారు. గెలుపొందిన జట్లకు ప్రథమ, ధ్యితియ, తృతీయ బహుమతులు తన తండ్రి గొడ్డిటి దేముడు వర్ధంతి రోజున ఇవ్వనున్నట్లు తెలిపారు

# గ్రామస్వరాజ్యానికి శ్రీకారం

### శ్రీకాకుళం శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం : పూజ్యబాపూజీ మహాత్మాగాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, అందులో భాగంగా వార్డు సచివాలయాన్ని ప్రారంభించుకుంటున్నట్లు శ్రీకాకుళం శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. బుధవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బలగలోని 4వ వార్డు బావాజీమెట్టలో వార్డు సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని సచివాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు మరియు గ్రామస్థాయిలో పరిపాలనను పౌరులకు మరింత అందుబాటులోకి తీసుకువచ్చే కొత్తవ్యవస్థను జిల్లావ్యాప్తంగా తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు ముందే ముఖ్యమంత్రి ఈ వ్యవస్థ గురించి ప్రకటించారని, అందులో భాగంగా నేడు ఈ వ్యవస్థకు రూపకల్పన చేసి ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా కేవలం నాలుగు మాసాల్లోనే దాదాపు 5 లక్షల మందికి పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరిగిందని చెప్పారు. నీతిగా, నిజాయితీగా ఎక్కడా ఎటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా అర్హులైన వారికి ఎంపిక పత్రాలను ఇవ్వడమైందని తెలిపారు. ఈ సచివాలయంలో ఉద్యోగాలకు ఎంపికయిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. పరిపాలన ప్రారంభమైన 70 ఏళ్లలో పౌరులకు సేవలు మరింత చేరువయ్యే దిశలో ఇదొక మలుపని ఈ సందర్భంగా చెప్పారు. పౌరులు వివిధ రకాల అధికారులు, వార్డుస్థాయి అధికారులు , సూచనలు ఇవ్వవలసిన అధికారులు, సమాచారాన్ని ఇవ్వవలసిన అధికారులు, పరిష్కరించే అధికారులు ఇకనుంచి సచివాలయంలోనే అందుబాటులో ఉంటారని చెప్పారు. ఇక్కడే పౌరులు తమ సమస్యలను వివరించి 72 గంటల్లోగా పరిష్కరించుకోవచ్చని వివరించారు. ప్రతీ 2000 జనాభాకు ఒక అధికారి ఉంటారని, ఇదొక అద్భుతమైన ప్రయోగమని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలు దాటి 8వ దశాబ్దంలోకి అడుగుపెడుతున్న తరుణంలో ఇదొక గొప్ప సౌలభ్యమని, దేశంలో మరే ఇతర ప్రాంతాల్లో ఇటువంటి విధానం లేదని, ముఖ్యమంత్రి ఆలోచన మేరకు దీన్ని ఏర్పాటుచేసుకోవడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ యం.గీత, నగరపాలక సంస్థ ఇంజినీర్ యస్.దక్షిణామూర్తి, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ రమణమూర్తి, టి.పి.ఆర్.ఓ జగన్మోహనరావు సహాయ ఇంజినీర్ సంతోష్, మాజీ పురపాలక ఛైర్మన్ మెంటాడ వెంకట పద్మావతి, మెప్మా సిబ్బంది, మహీబుల్లా ఖాన్, రఫీ, మామిడి శ్రీకాంత్, కోణార్క్ శ్రీను, వార్డు సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువగా పాలన

### రహదారులు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం: ప్రజలకు చేరువగా పాలన సాగించడమే ముఖ్యమంత్రి లక్ష్యమని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. బుధవారం నరసన్నపేట గ్రామ సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ 150వ జన్మదినాన గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రారంభించుకోవడం ముదావహమని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి తండ్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఆశయసిద్ధికై అహర్నిశలు క ృషి చేస్తున్నారని, పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారని తెలిపారు. మన జిల్లాలో ఒక్కరోజులోనే 836 సచివాలయాలు ప్రారంభించామని, 72 గంటల్లో అన్ని పథకాలు అర్హులకు అందచేయడం జరుగుతుందని అన్నారు. నెలన్నర వ్యవధిలో ఇంత భారీ ఉద్యోగ నియామకాలు చరిత్రలో నిలుస్తుందని అన్నారు. మనం పాలకులు కాదు సేవకులం అని మన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి చెప్పారని, అది గుర్తెరిగి అందరూ కలసి కట్టుగా పని చేయాలని సచివాలయ ఉద్యోగులకు హితవు పలికారు.. మీరంతా ఇక ప్రభుత్వ ఉద్యోగులు బాగా పనిచేసి గ్రామానికి, జిల్లాకు పేరు తేవాలని వారికి చెప్పారు. మంచి మనసున్న నాయకుడు మన ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి. అతడు మరో 20 ఏళ్ళు ప్రజలకు సేవ చేయడానికి దోహద పడాలని కోరారు. జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ సచివాలయం ఉద్యోగం వచ్చిన వారంతా కలా? నిజమా? అనే భావనలో వున్నారని, నోటిఫికేషన్ విడుదల, పరీక్షలు రాయడం, ఫలితాలు రావడం, నియామక పత్రం అందుకోవడం అంతా నెలన్నరలో జరిగిపోయాయని చెప్పారు. పరీక్షల నిర్వహణలో చిన్న స్థాయి ఉద్యోగి నుంచి కలెక్టర్, ఎస్పీ వరకూ అందరికీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి శాల్యూట్ చేశారు. ఇకపై ప్రతీ నెలా ఒక ప్రభుత్వ పథకం చొప్పున అమలు చేయనున్నారని, దానిని సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత సచివాలయ వుద్యోగులదే నన్నారు. అనంతరం పంట సాగు పత్రాలను మంత్రి చేతుల మీదుగా అందచేసారు. స్వచ్ఛభారత్ ట్రాక్టర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వి. రవికుమార్, డీఆర్డీఏ పీడీ కళ్యాణ్ చక్రవర్తి, తహసీల్దార్ కె. ప్రవల్లిక ప్రియ, ఎండిఓ ఎం. వెంకటరావు, ఈవో పిఆర్డీ జివి. రవికుమార్, పంచాయతీ ఈవో కె. మోహన్ బాబు, ధర్మాన క ృష్ణ చైతన్య, వైకాపా నాయకులు ఆరంగి మురళీధర్, చింతు రామారావు, కెసిహెచ్.భుక్త, కరిమి రాజేశ్వరరావు, చీపురు క ృష్ణమూర్తి, పొట్నూరు జగన్, పతివాడ గిరేశ్వరరావు, సాసుపల్లి క ృష్ణ బాబు, జి.శ్రీనివాస రావు, బలగ మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఇండియాలో ప్లేఫిట్ స్మార్ట్‌బ్యాండ్‌లు

ఢిల్లీ: ఛార్జింగ్ మరియు స్మార్ట్ డయల్ తొలగించడం తదితర ఫీచర్స్ ఢిల్లీకి చెందిన స్మార్ట్ర్, ఆడియో టెక్నాలజీ స్టార్టప్ రెండు కొత్త ఉత్పత్తులను ప్రారంభించింది. అందులో ఒకటి ప్లేఫిట్ రెండు ప్లేగో. ప్లేఫిట్ విభాగంలో రెండు వినూత్న ఉత్పత్తులను ప్రవేశపెట్టింది. ప్లేఫిట్21, ప్లేఫిట్53 స్మార్ట్ బ్యాండ్‌లు. ఇవి అమెజాన్‌లో ది గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ లో 28/29 సెప్టెంబర్ - 4 అక్టోబర్‌లో అందుబాటులో ఉంటాయి. ప్లేఫిట్ 21 ఫిట్‌నెస్ బ్యాండ్. ఇది మిలీనియల్స్‌కు ప్రాక్టికల్ ఫిట్‌నెస్ బ్యాండ్. సరికొత్త నోర్డిక్ ఎన్ఆర్ ఎఫ్ 52832 చిప్‌సెట్‌తో లోడ్ చేయబడి ఉంది. ప్లేఫిట్ 21 బ్లూటూత్ 4.2 ద్వారా కలుపుతుంది. 0.96 కలర్ డిస్ప్లేతో బ్యాండ్ ఐపీ68 ఆధారిత నీరు, డస్ట్‌ప్రూఫ్ స్మార్ట్ బ్యాండ్. టచ్ బటన్ యూఐ వినియోగదారుల హార్ట్ రేట్ పర్యవేక్షణ, స్టాప్‌వాచ్, పెడోమీటర్ మరియు స్లీప్ మానిటరింగ్ వంటి అనేక లక్షణాలు కలిగి ఉంది. టచ్ బటన్‌ను రెండు సెకన్ల పాటు నొక్కితే వినియోగదారుడు నిర్దిష్ట లక్షణం కోసం వివరణాత్మక గణాంకాలను పొందవచ్చు. మీ మానసిక స్థితి , వ్యక్తిత్వం ప్రకారం డయల్ ముఖం అనుకూలీకరించదగినది. ప్లేఫిట్ ఐఓటీ వేర్బుల్ అనే అనువర్తనంతో కలిసి.. ముడుచుకునే పట్టీలను కలిగి ఉంది. ఇది యూఎస్బీ పవర్ సోర్స్ ద్వారా మీ బ్యాండ్‌ను ఛార్జ్ చేయడానికి కూడా మిమ్మల్ని అనుమతిస్తుంది. మీ ఎస్ ఎన్ ఎస్ హెచ్చరికలు మీకు తెలియజేయడానికి ప్లేఫిట్ 21 వైబ్రేట్ అవుతుంది. ఇది బ్లాక్, పర్పుల్, బ్లూ రంగులలో లభిస్తుంది.

# అహింస, శాంతి సూత్రాలతో సమాజాభివృద్ధి



అనకాపల్లి: స్థానిక ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్‌లో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధి జయంతి వేడుకలు నిర్వహించారు. అనకాపల్లి మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, శాసన మండలి సభ్యుడు బుద్ద నాగజగదీష్ తదితరులు పాల్గొని మహాత్మునికి నివాళులు అర్పించారు. పీలా గోవింద సత్యనారాయణ, నాగజగదీష్ మాట్లాడుతూ అహింసా శాంతీ, సూత్రాలను ప్రపంచానికి అందించిన వ్యక్తి మహాత్మాగాంధి అని కొనియాడారు. బ్రిటీష్ పాలనలో బానిసలుగా బ్రతికిన భారతీయులకు విముక్తి ప్రసాదించిన నేత గాంధీజీ అన్నారు. అందుకే ఆయన మహాత్ముడు అయ్యాడని కొనియాడారు. అనకాపల్లికి రెండుసార్లు మహాత్ముడు విచ్చాసారని, అందుకే గాంధీమార్కెట్‌కు ఆయన పేరు పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు డాక్టర్ నారాయణరావు, టీడీపీ నాయకుడు బొలిశెట్టి శ్రీనివాసరావు, కాయల మురళీ, మళ్ల సురేంద్ర, కార్మిక సంఘం నాయకులు భోగలింగం, తదితరులు పాల్గొని అమర్ రహే అమర్ రహే అంటూ నినాదాలు చేసారు.

## కోటఉరట్లలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

### సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు



కోటఉరట్ల: మండల కేంద్రంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు సచివాలయాన్ని ప్రారంభించారు అనంతరం ఆర్యా వైశ్య సంఘం ఏర్పాటు చేసిన గాందీజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.గాంధీ మార్గం అందరికీ ఆదర్శమని యువత ఆ మార్గంలో నడవాలని ఎమ్మెల్యే గొల్ల బాబురావు తెలిపారు. బుధవారం 150 గాంధీ జయంతి సందర్భంగా కోటఉరట్ల పంచాయతీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, వైసిపి నాయకులు, సచివాలయ పరిపాలనాధికారి తదితరులతో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ప్రత్యేక అధికారితో కలిపి ఆశా వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు వాలంటీర్ల తో మాట్లాడారు .పక్కనే వీఆర్ఓ వీఆర్ఏ ఇస్తున్న పింఛన్లను ప్రత్యేక అధికారులతో పాటు పరిశీలన చేశారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని గ్రామంలో ప్రజలందరికీ అందించేందుకు కృషి చేయాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, ఎంపీడీవో ,తహశీల్దార్, పంచాయతీ పరిపాలనాధికారి సుబ్రమణ్యం సిడిపిఓ శాంతి ప్రియ, దత్తుడుబాబు,చంటిబాబు చిరంజీవిబాబు,వైసిపి మండల అధ్యక్షుడు పైలా రమేష్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పాపాహోంలో గాంధీ జయంతి వేడుకలు




సూర్యాబాగ్: స్థానిక పోలీస్ బ్యారెక్స్‌లో గల పబ్లిక్ మరియు పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ పాపాహోం ప్రాంగణంలో మహాత్మాగాంధీ 150వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర విశ్వకళాపరిషత్ విశ్రాంత ఆచార్యులు కందర్ప విశ్వనాథ్ హాజరై మహాత్మగాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించి గాంధీ జయంతి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన పాపాహోం బాలబాలికలను బాలురలను అతిథులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొని రావటానికి మహాత్మాగాంధీ చేసిన నిశ్వార్థ అహింస మార్గ సేవలను కొనియాడారు. ఒక భారతదేశంలోనే కాక దేశదేశాలలో మహాత్మాగాంధీకి ఘనకీర్తి లభించింది అన్నారు. సంస్థ అధ్యక్షులు పి. సత్యనారాయణ పాపాహోం చేపడుతున్న సేవా కార్యక్రమాలను తెలిపారు. సభానంతరం సాంస్కృతిక పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేయడం జరిగింది.

కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పి.వెంకటేశ్వరరావు, డి. సూర్యప్రకాశరావు, వి.రాజ్యలక్ష్మి, పాపాహోం మీడియా ఇన్‌చార్జి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, వై.కృష్ణమూర్తి, ఎం.డి.షంషుద్దీన్, పాపాహోం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సర్కిల్ మీదుగా భారీ ర్యాలీ




భీమునిపట్నం: గాంధీ జయంతి సందర్భంగా భీమిలి జోన్ వార్డు వాలంటీర్లు ప్లాస్టిక్ నిషేధం పై తగరపువలస వార్డ్ సచివాల యం నుండి అంబేద్కర్ సర్కిల్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు అనం తరం జోనల్ కమిషనర్ సి హెచ్ గోవింద రావు గాంధీ విగ్రహానికి పూలమాల వేశి నివాళలర్పించారు.

ఇందులో వార్డు వాలంటీర్లు జోనల్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకువెళతాం

### క్రిస్టియన్ ఔట్రీచ్ మినిస్ట్రీస్ చిల్డ్రన్ హోమ్‌లో జాతిపిత జయంతి వేడుకలు

అనకాపల్లి: మండలంలోని శంకరం గ్రామాలు క్రిస్టియన్ ఔట్రీచ్ మినిస్ట్రీస్ చిల్డ్రన్ హోమ్‌లో బుధవారం జాతిపిత మహాత్మాగాంధీ 150వ జయంతి వేడుకల్లో భాగంగా పేదలకు బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పాస్టర్‌లు మీ యోహాన్, బి. హెలీ నా దంపతులు గాంధీ పిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు విధి గా తమ శక్తి మేరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫాస్టర్ పి. తిమోతి, సిహెచ్ ప్రకాష్, ఏసుదాసు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

భీమునిపట్నం : స్థానిక బీచ్ వద్ద బిజెపి నాయకులు సత్తరవు వాయునందనరావు ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 150 వ జయంతి ఘణంగా నిర్వహించారు. ముందుగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీ స్ఫూర్తితో మనకు స్వాతంత్ర్యం వచ్చిం దని అన్నారు. ఆయన బాటలో అందరూ నడవాలనీ కోరారు. గాంధీ సిద్ధాంతాలు, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోరాట శైలిని వివరించారు. నేటి తరం విద్యా ర్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశ అభ్యున్నతి కి పాటు పడాలని సూచించారు. అనంతరం బిజెపి పార్టీ లో ఆంజనేయ స్వీట్ అధినేత రాజ్ కుమార్ పురోహిత్, సీరపు మహేష్ రెడ్డి, ఎస్.రాజేంద్ర ప్రసాద్, పైల సురేష్ చేరారు.

## సత్యదేవ డిగ్రీ కళాశాలలో ఘనంగా గాంధీజీ 150వ జయంతి ఉత్సవాలు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక శ్రీ వీరవేంకట సత్యదేవ డిగ్రీ కళాశాల నందు భారత జాతిపిత పూజ్యులు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 150వ జన్మదిన ఉత్సవములు ఘనంగా జరిగాయి.ముందుగా కళాశాల ప్రిన్సిపల్ మూర్తి గాంధీ గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ అడుగు జాడలలో నేటి యువత నడవ వలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. శాంతి, ధర్మం, అహింస. సత్యం బలమైన ఆయుధాలని, విద్యకు వినయమునకు ప్రాధాన్యత ఇవ్వవలెనని తెలిపారు. అదేవిధంగా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ లో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులన నిషేదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.అప్పారావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం జరిగిన పోస్టల్ పెయింటింగ్స్,పాటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## కాశ్మీర్ బూభాగం కావాలా? కాశ్మీర్ ప్రజలు కావాలో తేల్చుకొండి!

- ఇళ్ళ వెంకటేశ్వరరావు డిమాండ్

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రత్తిపాడు బార్ అసోసియేషన్,అల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు), ఏపి యుటిఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ పౌర హక్కుల సంఘం(ఏపిసియల్ ఏ)ల అధ్వర్యంలో బుధవారం ఆర్టికల్ 370 రద్దు, కాశ్మీర్ సమస్య పై నైపుణ్య డిగ్రీ కళాశాల లో జరిగిన సదస్సు లో ప్రధాన వక్త శ్రీ ఇళ్ళ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దు ద్వారా బీజేపీ కి కాశ్మీర్ భూ భాగం కావాలా?కాశ్మీర్ ప్రజలు కావాలో తేల్చుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ చర్య ద్వారా భారత ప్రభుత్వం కాశ్మీర్ ప్రజల హక్కులను కాలరాచింది అని, సున్నితమైన కాశ్మీర్ సమస్యను మరింత జటిలం చేసింది అని విమర్శించారు. కాశ్మీర్ ప్రజల అంగీకారం, అక్కడి అసెంబ్లీ అనుమతి లేకుండా ఆర్టికల్ 370 రద్దు చెల్లదని అన్నారు.మరో వక్త శ్రీ పాత్తూరి సురేష్ మాట్లాడుతూ ఏకపక్షం గా కేంద్ర ప్రబుత్వం చేసిన ఆర్టికల్ 370 రద్దు కోర్టులో నిలబడదు అన్నారు. జమ్మూ కాశ్మీర్ రాజ్యాంగం ప్రకారం క్లాజు 3 ప్రకారం 1952లోనే జమ్మూ కాశ్మీర్ బారత దేశం లో భాగమైంది అని, ఇపుడు బిజెపి ప్రబుత్వం ఆర్టికల్ 370 రద్దు ద్వార కాశ్మీర్ బారత్ లో బాగమైంది అని తప్పుడు ప్రచారం చేస్తుంది అన్నారు.మరో వక్త బుగత బంగార్రావు మాట్లాడుతూ మోడీ ప్రబుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ప్రజల మధ్య మతం పేరుతొ చిచ్చు రగిల్చి ఆర్ఎస్ఎస్ ఎజెండా అమలుచేస్తుంది అని అందులో బాగంగా ఆర్టికల్ 370 రద్దు అని చెప్పారు. మరో వక్త సయ్యద్ సహర్ మాట్లాడుతూ బారత దేశం బిన్న మతాల, జాతుల,బాషల ప్రజల కలయిక ద్వార బిన్నత్వంలో ఏకత్వం చిహ్నం అని, బిజెపి కాశ్మీర్ రద్దు ద్వారా రాజ్యాంగ స్ఫూర్తి బంగం కల్గింది అని చెప్పారు. ఈ సెమినార్ కి అద్యక్షత వహించిన ప్రతిపాడు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుగత శివ మాట్లాడుతూ చట్ట ప్రకారం ఆర్టికల్ 370 రద్దు తర్వాత కాశ్మీర్లో ప్రజల ప్రాదమిక హక్కులు లేకుండా జీవనం సాగిస్తున్నారు, తక్షణమే కేంద్ర ప్రభుత్వం అక్కడ ప్రజలు సాదారణ జీవనము గడిపే ల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఐలు జిల్లా ట్రెజరర్ ఆకాశపు మల్లేశ్వరరావు వందన సమర్పణ చేసారు.ఈ సదస్సులో ప్రతిపాడు యూటిఎఫ్ నాయకులు గణేష్,సుంకర.శ్రీనివాస్, న్యాయవాదులు కాళీ.ప్రసాద్, దేవి,నరసింహారావు,శ్రీను, ఎస్ఎఫ్ఐ నాయకులు హేమంత్,ఈశ్వర్ మరియు ప్రత్తిపాడు,కిర్లంపూడి. ఏలేశ్వరం మండల యూటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

### ఆదిత్య డిగ్రీ కళాశాలలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

కాకినాడ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయని ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్ నాయుడు తెలియజేశారు. నాటికి నేటికి వన్నెతరగని ఆదర్శమూర్తి, మున్నగు భావాలు వజా ్రయుధంగా చేసుకొని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమి కొట్టిన శాంతిదూత, జాతిరత్నం బాపూజి. ఎందరికో స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహనీయుడు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి 115వ జన్మదిన వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి.

## 28వవార్డులో మహా అన్నదాన కార్యక్రమం



విశాఖపట్నం : జి.వి.ఎం.సి 28వ వార్డులో మహా అన్నదానం కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మరియు విల్లూరి చిన్న తల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విల్లూరి.డాక్టర్ చక్రవర్తి చేతులు మీదుగా సుమారుగా రెండు వేళ్ళ మందికి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు 28 వ వార్డులో వెంకటేశ్వర మెట్ట మూడు గుళ్ళ దగర్లో వున్నా ఓం శ్రీ అభయ రూపిణి ఆదిశక్తి నాగదేవి దుర్గా భవాని పూజా పీఠం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం జరుగుతు వుంటుంది. ఈ సంఘం మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేయా లని ఆయన అంటూ, ఈ సంఘం యూత్ బాయ్స్ ని ఆయన అభినం దించారు. ఈ యొక్క కార్యక్రమంలో 27వ వార్డు మాజీ కార్పొరేటర్ శ్రీ వానపల్లి రవికుమార్,జనసేన పార్టీ నాయకుడు బి గోపి, విల్లూరి తిరుమల దేవి మరియు పెక్కు సంఖ్యలో వార్డు ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలు ముంగిటకే పరిపాలన

- ప్రభుత్వ విప్ బూడి - గ్రామ సచివాలయం ప్రారంభం
- ఉద్యోగులకు నియామక పత్రాలు పంపిణీ



దేవరాపల్లి : ప్రజలు ముంగిటకే పరిపాలన అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయం వ్యవస్థ ను ప్రారంభించిందని ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు అన్నారు. మేజర్ పంచాయతీ దేవరాపల్లి లో బుధవారం గ్రామ సచివాలయాన్ని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ గ్రామ స్వరాజ్యం ప్రతి రూపం గ్రామ సచివాలయాలు అన్నారు. అవినీతి రహిత పాలన అందించే లక్ష్యం గా సచివాలయం ఉద్యోగులు సత్వర సేవలు అందిస్తారన్నారు. ప్రజలు ఫిర్యాదు చేసిన 72 గంటల వ్యవధి లో సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. వై ఎస్. జగన్మోహన్ రెడ్డి హయం లో రాష్టంలో ఉద్యోగాల విప్లవానికి శ్రీకారం చుట్టారన్నారు. నాలుగు నెలల వ్యవధి లోనే నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చి, దేశ చరిత్రలో రికార్డు స ృష్టించారని ఆదేతరహాలో ప్రతి యేటా ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేస్తారని అన్నారు. గ్రామ సచివాలయంలో ఉద్యోగులు పారదర్శకత తో పని చేయాలన్నారు. అనంతరం సచివాలయం ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ నియామకాల పత్రాలు అందుకున్న వారి కళ్ళల్లో ఆనందం కనిపించింది. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం లో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరావు, మండల ప్రత్యేక అధికారి జి. మహాలక్ష్మి, ఎంపీడీఓ సుబ్బలక్ష్మి, తహసీల్దార్ రమేష్ బాబు, ఎంఈఓ రవీంద్ర బాబు, వ్యవసాయాధికారి సునీతా, కర్రి సత్యం, బూరె బాబురావు, లలితా నాయుడు, సింహాచలం నాయుడు, అప్పలరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో గాంధీ జయంతి



భీమునిపట్నం: జాతిపిత మహాత్మా గాంధీ 150వ జయంతి సందర్భంగా టిడిపి పార్టీ భీమిలి డివిజన్ ఆధ్వర్యంలో భీమిలి బీచ్ లో ఉన్న గాంధీజీ విగ్రహాలకు డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలు గంటా నూకరాజు, గొలగాని నరేంద్రకుమార్ సంయుక్తంగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ నేటికి గాంధీజీ జన్మించి 150 వసంతాలు పూర్తికావస్తుందని మనదేశాన్ని ఆక్రమించి పాలిస్తున్న బ్రిటిష్ వారి చెరనుండి భారతీయుల్ని విముక్తుల్ని చేసి బ్రిటిష్ వారిని ఇక్కడనుండీ తరిమికొట్టాలనే ఏకైక లక్ష్యంతో మహాత్మా గాంధీ అహింసా మార్గంలో బ్రిటీష్ వారిపై తిరుగుబాటు చేశారని గంటా నూకరాజు తెలియజేశారు. మహాత్మా గాంధీ గారు చేపట్టిన అహింసా పోరా టం చినికి చినికి గాలివానై ఎందరో మహానుభావులు ముందుకు వచ్చి గాంధీ కి సహకరించి స్వాతంత్ర్యం రావడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఎందరో మహానుభావులు జన్మించి వారి యొక్క జీవితాన్ని మనదేశానికి స్వాతంత్ర్యం రావడంకోసం దారపోసిన మహనీయులను మనం గుర్తుచేసుకోవడమే కాకుండా ప్రతీ విద్యార్థిని విద్యార్థులకు తెలియచెప్పవలసిన అవసరం ఉందని గంటా నూకరాజు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, కనకల అప్పల నాయుడు, కాసరపు. ఎల్లాజి, కంచెర్ల కామేష్, కొక్కిరి అప్పన్న, వియ్యపు పోతురాజు, గండిబోయిన పోలిరాజు, కె.ఎస్.ఆర్.కృష్ణా రావు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయం ప్రారంభం



ప్రతిజ్ఞ చేయుచున్న ఐఓపీఆర్డీ వరలక్ష్మి

కొయ్యూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాలన్నీ, మండలంలో చిట్టేపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన సచివాలయాలన్నీ ఎంపీడీవో రెహమాన్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుమర్ల సూరిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా మహాత్మాగాంధీ 150వ జయంతి సందర్భంగా మహాత్మాగాంధీ ఫొటోకు పూలమాల వేసి, నివాళు లర్పించారు. అనంతరం ఐఓపిఆర్డి వరలక్ష్మి అక్కడ వారితో ప్రతిజ్ఞ చేయించారుఏ. ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి వారా నూకరాజు మాట్లాడుతూ, వందరోజుల పాలనలోనే సిఎం జగన్ నిరుద్యోగులకు ఇచ్చిన మాట నెరవేర్చి లక్షలాది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. వైసీపీ నేత బడుగు రమేష్ మాట్లాడుతూ లక్షా నలభైవేల ఉద్యోగాలు సచివాలయ ఉద్యోగాలతో, ప్రతిపక్ష పార్టీ వారు ఉంటే గమనించాలి. సచివాలయ ఉద్యోగాలు, వీరందరూ వైఎస్ఆర్ పార్టీ, నాయకులు కొడుకులు గాని, కుటుంబ సభ్యులు గాని లేకుండా ఎటువంటి స్వార్థ ప్రయోజనాలకు వీలు లేకుండా, అర్హత కలిగిన వారికి మాత్రమే, సచివాలయ ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఆరునెలల్లో మంచి సిఎంగా నిరూపించుకుంటానని చేసినట్లుగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చి, ఆశావర్కర్లు జీతాలు పెంచి నిరూపించు కున్నారన్నారు. రైతు భరోసా వంటి కార్యక్రమాలు చేపడు తున్నామన్నారు. గ్రామ ప్రజలందరూ ఆఫీసులు చుట్టూ తిరగకుండా గ్రామ సచివాలయాలలోనే అన్ని పనులు చేసుకునే విధంగా సచివాలయాలు ఏర్పాటు చేయడం ఇది చాలా శుభపరిణామని అందరూ భావించాలన్నారు. మీటింగ్ అనంతరం ఏర్పాటు చేసిన టెంట్లు పడిపోవడంతో ఎవరికి ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసరు పార్వతమ్మ, ఎంఇవో బోడం నాయుడు, సిడిపిఓ గౌతమి, ఎపిఎం పలు శాఖల జెఇలతో పాటు పంచాయితీ కార్యదర్శులు, వాలంటరీలు, అర్హత సాధించిన సచివాలయ ఉద్యోగస్తులు, నాయకులు జల్లిబాబులు, పిఎసిఎస్ అధ్యక్షుడు గజ్జయ్యదొర, గాడీ సత్యనారాయణ, ఊరి సూరిబాబు, అప్పారావు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశం అనంతరం పడిపోయిన టెంట్లు

## రక్తదాన శిబిరం

భీమునిపట్నం: గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ప్రజ్వల్ డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం, ఉచిత ఇ.ఎన్.టి, దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ రక్తదానం శిబిరాన్ని వైసిపి నేత అక్రమాని వెంకటరావు, మణికంఠ స్వీట్ షాపు అదినేత అదిమూలం నాగరాజు లు ప్రారంభించారు. రక్త దానం ఏభై మంది చేశారు. వారికి హాసిని ఎస్టేట్స్ కన్‌స్ట్రక్షన్ మేనే జింగ్ డైరెక్టర్ ఎ.వి.ఎస్. వర్మ టీ షర్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇ.ఎన్.టి డాక్టర్ శ్యామసుందర్ , ప్రజ్వల్ డెంటల్ క్లినిక్ డాక్టర్ ప్రవీణ, వుయ్ కేర్ యు సంస్థ ఇన్ చార్జ్ శ్రీనివాస్ రెడ్డి, బసవ కృష్ణ మూర్తి, లాయర్ సునీల్, కదిరి జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం, విజ్ఞాన్ విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



భీమునిపట్నం : సి బి యస్ సి క్లస్టర్స్ నిర్వహించిన, రాష్ట్ర స్థాయి లాంగ్ జప్ అండర్ -14 కేటగిరి లో, అరవైమంది విద్యార్థులు పాల్గొనగా , తిమ్మాపురం విజ్ఞాన్ విద్యాలయం లో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్ధి కె. చరణ్ సాయికి ద్వితీయ స్థానం నిలిచి వెండి పతకం సాధించాడు. ఈ విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విజ్ఞాన్ విద్యాలయాల చైర్మన్ లావు రత్తయ, విద్యార్ధి కె,చరణ్ సాయిని, మరియు తల్లి దండ్రులు కె.రవికుమార్,సుధారాణీ లను అభినందించి, రెండు వేలు నగదును బహూకరించారు. ఈ సందర్భంగా పి ఇ టి, యన్.దొరబాబును, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.

## కాత్యాయని దేవీ అలంకరణలో రత్నగిరి దేవతలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో క్షేత్ర రక్షకులుగా ఉన్న శ్రీ వనదుర్గ కనకదుర్గమ్మ అమ్మవార్లు దసరా మహోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు బుధవారం కాత్యాయని దేవి అలంకారములో భక్తులకు దర్శనము ఇచ్చారు. భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవార్లను దర్శించి తీర్ధ, ప్రసాదములు స్వీకరించారు.

## గ్రామ సచివాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక పంచాయతీ పరిధిలో సచివాలయంను బుధవారం ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ఘనంగా ప్రారంభించారు.అనంతరం గాంధీ జయంతి సందర్భంగా పంచాయతీ మినీ పార్క్ నందు గాంధీజీ విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రామ్ కుమార్ మరియు స్థానిక వైసీపీ నాయకులు శెట్టిబత్తుల.కుమార్ రాజా,కొండపల్లి.అప్పారావు,బివిస్వీ.ప్రసాద్, బత్తుల.రవికుమార్, దడాల. సతీష్,కొల్లు. చిన్న,బొబ్బిలి. వెంకన్న, అల్లాడ.సూరిబాబు,ధారా.వెంకటరమణ,బండారు.అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.



**నవరాత్రి మహోత్సవాలలో భాగంగా 20వవార్డు అంగటిదిబ్బ యూత్ ఆధ్వర్యంలో జరిగిన కుంకుమ పూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 20వవార్డు ఎక్స్ జివియంసి కార్పొరేటర్ బుద్దల అనూరాధ, రాష్ట్ర కార్యదర్శి, యువజన విభాగం మరియు 20వవార్డు ఎక్స్ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.**

# అడ్డూరు వద్ద కారు గూడ్సు ఆటో ఢీ

## ఆటో డ్రైవరుకు తీవ్రగాయాలు, విశాఖ కెజిహెచ్‌కు తరలింపు



ప్రమాద స్థలం వద్ద దెబ్బతిన్న కారు, ఆటో



ప్రమాద స్థలంలో తీవ్రగాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న ఆటో డ్రైవరు కె.సన్యాసిరావు

చోడవరం : వెంకన్నపాలెం-సబ్బవరం ప్రధాన రహదారి అడ్డూరు గ్రామం నూకాలమ్మవారి ఆలయం సమీపంలో బుధవారం మధ్యాహ్న సమయంలో కారు-గూడ్సు ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఆటో డ్రైవరు కె.సన్యాసిరావుకు తీవ్రగాయాలయ్యాయి. విశాఖ నుంచి చోడవరం వైపు ఆటో వస్తుండగా, చోడవరం వైపు నుంచి విశాఖకు వెళుతున్న కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో నడుపుతున్న డ్రైవరు రెండు కాళ్ళు విరిగిపోగా, కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మొబైల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని 108కు సమాచారం అందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఆటో ముందు భాగం పూర్తిగా నుజ్జుకాగా, కారు ఎడమవైపు ముందు భాగం దెబ్బతింది.

# గ్రామ స్వరాజ్యమే గాంధీ ధ్యేయం



దేవరాపల్లి : గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం అందించే లక్ష్యం గా ముఖ్యమంత్రి వై ఎస్. జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతుందని ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లి లో బుధవారం గాంధీజీ 150 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్య వైశ్య సంఘము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో అయన ముఖ్య అతిధిగా హాజరై గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే బూడి మట్లాడుతూ గాంధీజీ ఆశయ సాధన కోసం యువత అడుగులు ముందుకు వేయాలన్నారు. యువతకు ప్రోత్సాహం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆర్య వైశ్య సంఘము చేపట్టిన పలు సేవ కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారం అందుతుందని అయన తెలిపారు. అనంతరం ఆర్య వైశ్య సంఘము సమకూర్చిన బియ్యం 15 మంది పేదలకు 10 కేజీలు చప్పున పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్క రావు, మండల ప్రత్యేక అధికారి జి. మహా లక్ష్మి, తహసీల్దార్ జె. రమేష్ బాబు, ఎంపీడీఓ సి హెచ్. సుబ్బలక్ష్మి, మండల విద్యా శాఖాధికారి రవీంద్ర బాబు, కొల్లూరి పైడి రాజు, వెత్సా రమేష్, రాజేష్, గాలి సత్య నారాయణ, వరదపు రెడ్డి లలితా నాయుడు, గండిపడాల అప్పల రాజు, రాం బాబు, కర్రి సత్యం, బూరె బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ హిందీ ప్రేమీమండలి ఆధ్వర్యంలో గాంధీ జయంతి



భీమునిపట్నం: మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఆదర్శ హిందీ ప్రేమీమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదర్శ హిందీ ప్రేమీమండలి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గంటా నూక రాజు ముందుగా గాందీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహాత్మాగాంధీ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి విద్యార్థులకు మహాత్మా గాంధీ జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కె.ఎస్.ఆర్ కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే వుయ్ కేర్ యు ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు వుయ్ కేర్ యు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భీమిలి బీచ్‌లో ఘణంగా నిర్వహించారు. అంబేద్కర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు స్వామి, మాజీ ఎంఇఓ రామంలు ముందుగా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ బాటలోనే నడవాలనీ పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో వుయ్ కేర్ యు సభ్యులు అవినాష్, మేరి,దిలీప్, దినేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే భీమిలి బీచ్ రోడ్ లో ఉన్న గాంధీ విగ్రహానికి ఆంధ్ర చైతన్య పార్టీ నాయకులు కంటుభుక్త రామానాయుడు, సునీతలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పార్టీ పిల్లలకు స్వీట్స్ పంపిణి చేసారు ఇందులోపార్టీ నాయ కులు కె.శ్రీనివాసరావుకార్యకర్తులు పాల్గొన్నారు.

### వేములపూడిలో ఘనంగా

# గాంధీ జయంతి వేడుకలు



నర్సీపట్నం : గాంధీ మార్గం అందరికీ ఆదర్శమని యువత ఆ మార్గంలో నడవాలని వేములపూడి వైఎస్సార్ సీపీ నాయకులు గుడివాడ లోవరాజు తెలిపారు. బుధవారం 150 గాంధీ జయంతి సందర్భంగా వేములపూడి పంచాయతీ కార్యాలయంలో సచివాలయ పరిపాలనాధికారి తదితరులతో కలిసి గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారితో కలిపి ఆశా వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు వాలంటీర్ల తో మాట్లాడారు. పక్కనే వీఆర్ఓ వీఆర్‌ఏ ఇస్తున్న పింఛన్లను ప్రత్యేక అధికారులతో పాటు పరిశీలన చేశారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని గ్రామంలో ప్రజలందరికీ అందించేందుకు కృషి చేస్తానని లోవరాజు తెలియజేశారు.

### ఎమ్మెల్యేనే కులవివక్షకు గురి చేస్తే ఎలా...

# నియోజకవర్గంలో నాకు పరిపాలన స్వేచ్ఛ కావాలి

## పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆవేదన

నర్సీపట్నం/కోటవురట్ల. : మూడు సార్లు విజయం సాధించి అధికారంలోకి వచ్చిన నాకు పరిపాలన స్వేచ్ఛ దొరకడం లేదు అని పాయకరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన పలు కార్యక్రమాలు లో ఆయన మాట్లాడుతూ... తనకు అనుభవం ఉన్నదని, పరిపాలనలో వివక్షకు గురవుతున్నానని అన్నారు. తాను ధళితుడను కావడం కూడా కారణమమై ఉండి ఉంటే మాత్రం తన తప్పు కాదన్నారు. ఎమ్మెల్యే పవర్ తమ వద్దే ఉన్నట్టు కొంతమంది నాయకులు వ్యవహరిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 73 సంవత్సరాల గడచిన తరువాత కూడా వివక్ష అన్యాయం అన్నారు. ఇకనైనా అటువంటి నాయకులు పద్ధతి మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు విలేఖరులతో కూడా బహిరంగంగానే ఆయన మాట్లాడి తాను వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనను ఎమ్మెల్యేగా గుర్తించకపోవడం, ఎమ్మెల్యేతో పని లేదంటూ ప్రచారం చేసుకోవడం కొంతమంది నాయకులు మానుకుంటే మంచిదని ఆయన హెచ్చరించారు .ఎమ్మెల్యే నైన నాకే ఇటువంటి పరిస్థితి ఉంటే ప్రజలకు ఎలా సేవ చేయగలను అని ఆయన ప్రజలను ప్రశ్నించారు .ఇప్పుడైనా ప్రజలు తనకు అత్యధికంగా మద్దతు ఇచ్చిన దానికి నాయకులందరూ గౌరవించి తన పరిపాలనా స్వేచ్ఛ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# చోడవరంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



చోడవరం : చోడవరం పట్టణంతోపాటు మండలంలోని పలు ప్రాంతాలలో గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గోవాడ గ్రామంలో సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహాత్మాగాంధీ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. చోడవరంలోని ప్రేమ సమాజం, హార్డింజ్ రెస్ట్ హౌస్, పెదబజారువీధి, ఆర్యసమాజ భవనం, లక్కవరం జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాల, కోఆపరేటివ్ కోలనీ ఇందిరాపార్కు కొత్తూరు జంక్షన్ వద్ద గల మహాత్మాగాంధీ విగ్రహాలకు పలు సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్ నరేష్ బిర్లంగి, ఎస్.వి.మధు, కలగర్ల శేషగిరిరావు, ఆర్క్ ప్రసాద్, గూనూరు ప్రభాకర్,నాగిరెడ్డి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో మహాత్మాగాంధీ 150వ జయంతి వేడుకలు



పెద్దాపురం : జాతిపిత మహాత్మాగాంధీ 150వ జయంతి వేడుకలు వివిధ ప్రదేశాలలో రాజకీయ ప్రముఖులు ఘనంగా నిర్వహించారు. స్థానిక మహాత్మాగాంధీ మున్సిపల్ పార్కులో గల గాంధీ విగ్రహానికి శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మహాత్ముని విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఐసిఐసిఐ బ్యాంకు వద్ద గల గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ సూరిబాబురాజు, మాజీ వైస్ ఛైర్మన్ కురుపూరిరాజు, కనకాల సుబ్రహ్మణ్యం, నెక్కంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక మరిడమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద గల మహాత్మాగాంధీ విగ్రహానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, పట్టణ వైసీపీ నేత గోలి రామారావు, దవులూరి సుబ్బారావుల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి 150వ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు.

### జోగినాధునిపాలెంలో

# గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గణేష్

- చెట్టుపల్లి గ్రామ సచివాలయం లో నూతన ఉద్యోగులకు నియామక పత్రాలు
- వేములపూడి లో ప్రత్యేక అధికారిణి సచివాలయాలు ప్రారంభోత్సవం
- మున్సిపాలిటీలోని 12 13 వార్డు సచివాలయాలు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం - ఘనంగా ఐసిడిఎస్ ఉద్యోగులు ఎమ్మెల్యే కు సన్మానం
- ట్రాక్టర్ను తొలి అభిమానులను ఆశ్చర్య పరిచిన ఎమ్మెల్యే గణేష్
- ప్రత్యేక ఆకర్షణగా పెద్ద బొడ్డేపల్లి లోని వార్డు సచివాలయం అన్న ఎమ్మెల్యే



జోగినాధునిపాలెంలో విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం



వేములపూడిలో సచివాలయం ప్రారంభానికి ప్రత్యేక అధికారిణి

నర్సీపట్నం : గాంధీ జయంతి రోజున నర్సీపట్నం నియోజకవర్గంలోని మండలాల్లో నూతన సచివాలయం కార్యాలయాలను ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రారంభోత్సవాలు చేశారు.నర్సీపట్నం జడ్పీ మెయిన్ స్కూల్ లో వైయస్సార్ కంటి వెలుగు అనే షార్ట్ ఫిలిం చిత్రీకరించడానికి ఎమ్మెల్యే స్విచ్ ఆన్ చేసి స్టార్ట్ చేశారు.అనంతరం జోగినాధునిపాలెం లోని మాజీ కౌన్సిలర్ వర్రి శ్రీనివాసరావు ఏర్పాటుచేసిన గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు .నాతవరం మండలం, గొలుగొండ మండలం లోని గుండు పాల నర్సీపట్నం మండలంలోని చెట్టిపల్లి , మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద బొడ్డేపల్లి తదితర సచివాలయ భవనాలను ఆయన ప్రారంభించారు. గురందొరపాలెం వేములపూడి సచివాలయం మండల ప్రత్యేక అధికారిణి ప్రారంభోత్సవం చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన ఉద్యోగులకు నియామక పత్రాలను అందజేశారు. గ్రామ సచివాలయం సచివాలయ ఉద్యోగులు గ్రామ వాలంటీర్లు ప్రభుత్వానికి రెండు కళ్లు వంటివి అని అన్నారు. ప్రభుత్వ పాలన సులభతరం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగు నెలల కాలంలో సుమారు 4 లక్షల ఉద్యోగాలను కల్పించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వీరంతా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో రాణికి గోవిందరావు, డి ఎల్ పి ఓ ఆర్ శిరీష రాణి, ఇన్చార్జి ఎంపీడీవో రమణబాబు, ఈవోపీఆర్డీ సిహెచ్ ప్రేమలీల ,మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, వైయస్సార్ మండల రూరల్ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ ,పట్టణ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ పలువురు మాజీ కౌన్సిలర్లు వైఎస్సార్ సీపీ నాయకులు, వాలంటీర్లు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చెట్టుపల్లి, బొడ్డేపల్లి, వేములపూడి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ సిబ్బంది ఏర్పాటుచేసిన స్టాల్ ను ప్రత్యేకంగా ఎమ్మెల్యే చూసి కొనియాడారు .అన్నప్రాసన కార్యక్రమం చేశారు. ఆయన్ను గజమాలతో సిడిపిఓ సూపర్వైజర్లు సన్మానం చేశారు.



నియామక పత్రాలు అందిస్తున్న దృశ్యం



అంగన్వాడీలు ఎమ్మెల్యేకి సన్మానం

# అహింసాపరమోధర్మః



అనకాపల్లిః మహాత్మగాంధీ 150 జయంతి సందర్భంగా మహాత్మ సేవా సంఘం ఆద్వర్యంలో ఉడ్‌పేటలో పేదలకు వస్త్రాలు పంపిణీ జరిగింది. సంఘం వ్యవస్థాపకులు మందపాటి జానకిరామరాజు ఆద్వర్యంలో ముందుగా ప్రముఖ వైద్య నిపుణులు జి. రామ్మూర్తి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాని మాట్లాడుతూ గాంధీజీ స్వాతంత్ర్యం తీసుకు రావడానికి అహింసా మార్గంలో చేసిన పోరాటాన్ని గుర్తుచేసారు. అనంతరం పేదలకు వస్త్రాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొణతాల మురళీ కృష్ణ, పలక రాము, లొట్టాల మురళీ కృష్ణ, జగన్మోహన్, కొల్లి రత్నకుమారి, బొడ్డేటి శివ, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

అనకాపల్లిః వైసీపీ నాయకులు కాండ్రేగుల చందు జన్మదినం సందర్భంగా చందు యువసేన ఆద్వర్యంలో ఎన్టీఆర్ వైద్యాలయంలో రోగులకు పండ్లు, రొట్లు చందు చేతుల మీదుగా పంపిణీ చేసారు. అలాగే పలు ప్రాంతాలలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆడారి రాజు, బొడ్డేటి కిరణ్, నీలకంఠేష్, వాసు, పెదపాటు శివ, గుణ, శ్రీను, సురేష్, నానీ, అవినాష్, చందు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్ధి వ్యక్తిత్వ వికాసానికి ఆధ్యాత్మిక చింతన దోహదం: డా.శేషారెడ్డి



గండేపల్లి : తూర్పుగోదావరిజిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఆధ్యాత్మిక ప్రాగణం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిం చారు.డా.శేషారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ విద్యార్ధుల వ్యక్తిత్వ నిర్మాణంలో ఆధ్యాత్మిక చింతన ఎంతో దోహదపడుతుందని,మానసిక వికాసానికి,శాంతికి, ఆధ్యాత్మిక భావన అలవర్చుకోవాలనీ,క్రమశిక్షణ లేని జ్ఞానం వ్యర్ధం అని అటువంటి క్రమశిక్షణలేక నేడు అనేక మంది ఆత్మహత్యలు చేసుకుం టున్నారని అన్నారు.ముఖ్య అతిధిగా అంతర్జాతీయ సువార్తికులు బ్రదర్ అనిల్ కుమార్ కుమార్తె సిస్టర్.శ్రద్ధ పాల్గొని ప్రసంగించారు. విద్యార్ధుల నుద్దేశించి ఆమె మాట్లాడుతూ ఏవిద్యాసంస్థ లోనూ ఇటువంటి ఆధ్యాత్మిక ప్రాంగణం చూడలేదని, ఇటువంటి కళాశాలలో విద్యనభ్యసించడం మీఅందరి అదృష్టం అనీ,ప్రతీఒక్కరూ దైవచింతన కలిగి,స్నేహభావంతో మెలగాలని, భాహ్య సౌందర్యం కంటే ఆత్మ సౌందర్యం కలిగి ఉండాలి అని క్రీస్తు భోధనలను వివరించారు. డైరెక్టర్. డా.సుగుణారెడ్డి మాట్లాడుతూ ఆదిత్య క్యాంపస్‌లో వివిధ దేశాల, రాష్ట్రాలకు చెందిన పలు సంస్కృతులు,సాంప్రదా యాలు,పలు భాషలు మాట్లాడే విద్యార్ధులతో విజ్ఞాన ప్రాంగణం మినీ ప్రపంచం ఆదిత్య అనీ సర్వమత సామరస్యాన్ని విద్యార్ధులలో ద్విగుణీ కృతం చేయడానికి ఒకే ప్రాంగణంలో సర్వమ తాలకు సమాన ప్రాధాన్యత నిస్తూ గుడి,చర్చి, మసీదు లను ఏర్పాటు చేసామన్నారు.అనంతరం మిస్.శ్రద్ధను జ్ఞాపిక నిచ్చి సన్మానించారు.

# లైసెన్స్ సర్వేయర్లకు సచివాలయ ఉద్యోగాల్లో ప్రాధాన్యతనివ్వాలి - సిఐటియు

విశాఖపట్నం: రాష్ట్ర రెవెన్యూశాఖలో సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్లకు సచివాలయ ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత నివ్వాలని సిఐటియు నగర ప్రధానకార్యదర్శి ఎం.జగ్గునాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లైసెన్స్ సర్వేయర్లు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన ధర్నాకు సంఘీభావంగా ఆయన పాల్గొని ప్రసంగించారు.

రెవెన్యూశాఖలో ప్రభుత్వం వీరికి 2008 నుండి విధుల్లోకి తీసుకుంది.

కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి వీరికి శిక్షణనిచ్చింది. ఏనాటికైనా మాకు పర్మినెంట్ ఉపాధి లభిస్తుందనే ఆశతో వీరికి తగు జీతము ప్రభుత్వం ఇవ్వకపోయినా వీరు పనిచేస్తూ వస్తున్నారు. వీరి కృషి వలన ప్రభుత్వానికి వందల కోట్లు ఆదాయం సమకూరుతోంది. ఈ పోస్టులలో ప్రభుత్వం పర్మినెంట్ ఉపాధి ప్రాతిపదికన ఇతరులను తీసుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది.

పర్మినెంట్ ఉపాధి కల్పించడం మంచిదే అదే సందర్భంలో మంచినైపుణ్యం కలిగివుండి, సంవత్సరాల తరబడి పనిచేస్తున్న వారి ఉపాధిని కూడా ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి. ఇప్పటికే ఖాళీగా వున్న పోస్టుల్లో వీరికి ప్రాధాన్యతనివ్వాలి. క్రొత్త నియామకాల్లో నిబంధనలు అమలులో వీరికి కొన్ని సడలింపులు ఇచ్చి వీరికి పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలని, వీరందరి ఉపాధి రక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. సంవత్సరాల తరబడి పనిచేస్తున్న వీరిని రోడ్డుపై పడేయకుండా ప్రభుత్వం చూడాలని జగ్గునాయుడు డిమాండ్ చేసారు.



*జై భరత్ నగర్ గ్రామంలో ఆ గ్రామానికి సంబంధించి సింగల్ ఫేస్ కరెంటు ఉండేది లో ఓల్టేజ్ వలన ఎలక్ట్రానిక్ పరికరాలు పాడైపోయేవి అందువల్ల ప్రజల అభ్యర్ధన మేరకు జీవీఎంసీ వారు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారితో వివరించగా వెంటనే స్పందించి సింగల్ ఫేస్ తీసి త్రీఫేస్ కరెంటు లైన్లు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 37వ వార్డు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డేటి నాగేశ్వరరావు ( నాగు ), కన్వీనర్ పి అప్పారావు, మహిళా ప్రెసిడెంట్ పి పద్మ, బీసీ సెల్ ప్రెసిడెంట్ పి గణేష్ , పి గోపి పాల్గొన్నారు.*

# ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీజీ 150వ జయంతి వేడుకలు



గాజువాక: భారత మాత ముద్దుబిడ్డ, జాతిపిత గాంధీజీ 150 జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పారిశ్రామికప్రాంతంలో పలు వార్డులలో పార్టీలకు, కుల,మతాలకు అతీతంగా, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో, పరిశ్రమలలో బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాందీజీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతిపిత గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్యంపోరాటంలో సత్యగ్రంద్వారా గాంధీజీ చేసిన పాత్రను దేశం ఎన్నటికీ మరువలేదని కొనియాడారు. దేశమాత స్వేఛ్చకోసం ఆయన అనేక పోరాటాలను చేసారని అన్నారు. భారత ప్రజలను బానిసలుగా చేసి, దేశాన్ని విఛ్చిన్నం చేసి, ఆర్ధిక సంపదను దోచుకునే బ్రీటీషు సామ్రాజ్యాన్ని కూకటివేళ్ళతో పెకిలించి, స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు బాపూజీ అని అన్నారు. ఆయన సూచించిన అహింసామార్గం అత్యుత్తమ మార్గమని అన్నారు. ఆయన అడుగు జాడలలో ప్రతీ ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపానేతలు, కాంగ్రెసునాయకులు, జనసేన నాయకులు, అధికారులు, పోలీసులు, ఉపాద్యాయులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు. గాజువాక వైకాపా పార్టీ కార్యాలయంలో వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాందీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి వైకాపా నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయంలో తెదేపా శ్రేణుల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహుదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాత్మాగాంధీజి, లాల్‌బహుదూర్‌శాస్త్రీ లను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పల్లాశ్రీనివాసరావు, బొండా జగన్, కొండబాబు, రాజేష్, కనకరాజు, ఆనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.గాజువాక వర్తక సంఘం ఆధ్వర్యంలో బిసిరోడ్డులో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంపంగి ఈశ్వరరావు, బి.యన్.పాత్రుడు, సేవాదళ్ శ్రీనివాస్‌గౌడ్, యువశ్రీ, నిర్మలారెడ్డి, మంత్రి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.48వార్డు ప్రకాష్‌నగర్ ఇందిరాకాగ్రెస్ కార్యాలయంలో వార్డు అధ్యక్షులు ఎస్.మరియాదాస్ ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.సుశీల, వరలక్ష్మి, రజియాబేగం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 48వ వార్డు వైకాపా అధ్యక్షుడు జీవీయస్ఎన్ రాజు ఆద్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కన్నబాబు, బాబురావు, చట్టినూకరాజు తదితరులు పాల్గొన్నారు. జీవీయంసీ 45వ వార్డులో వైకాపా వార్డు అధ్యక్షుడు గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైకాపా శ్రేణులు పాల్గొన్నారు. జీవీయంసీ 49వ వార్డు అల్లూరిసీతారామరాజు కాలనీలో జనసేనపార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేనపార్టీ నాయకులు దుంగా దేవన్‌రాజు పాల్గొని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పోలారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తులసి, ఇంద్రజిత్ తదితరులు పాల్గొన్నారు. మల్కాపురం ప్రకాశ్‌నగర్‌లో వికలాంగుల సేవాసంఘం ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ డిఎస్ఎన్, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారిణి. ఇపియస్ భాగ్యలక్ష్మి, సంఘం అధ్యక్షులు సింగుపల్లి శ్రీనివాసరావు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



## నేర నియంత్రణకు బందోబస్తు



కంచరపాలెం : బుధవారం వెస్ట్ సబ్ డివిజన్ సిఐ కాళిదాసు ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో దసరా సెలవులకు అందరూ తమ సొంత జిల్లాలకు వెళ్ళి పోతూ ఉండడంతో తమ సబ్ డివిజన్‌లో నేర నియంత్రణ కొరకు తమ సిబ్బందిని పెంచినట్టుగా తెలిపారు. అలాగే తమ సొంత జిల్లాలకు వెళ్లే వ్యక్తులు కోరితే ఎల్ ఎన్ హెచ్ వో కెమెరాలను ఏర్పాటు చేస్తామని, అలాగే విలువైన వస్తువులను లాకర్లో పెట్టుకుని వెళితే నేరం జరిగినా.. ఆస్తి నష్టం జరగదని, అని అన్నారు.

# అహింసకు ప్రతీక బాపూజీ: ఎస్సై పి. బుజ్జిబాబు



రావులపాలెం: స్థానిక పోలీస్ స్టేషనులో బుధవారం పూజ్య బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఎస్సై పి. బుజ్జిబాబు తన సిబ్బందితో గాంధిజి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ గాంధిజి సత్యం ధర్మం అహింసలకు మారు పేరని, ఆయన చూపిన మార్గంలో నేటి యువత నడచుకోవాలని, ఆయన భారత దేశానికే కాక ప్రపంచానికే ఒక దారి చూపిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. గాంధీజీ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, బాపూజీ మార్గం అనుసరణీయమని అందుకే ఆయన ప్రపంచమంతా కీర్తింపబడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి దుర్గారావు, వైకుంఠం, గీతాకృష్ణ, సతీష్, సురేంద్ర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సచివాలయాలు ప్రారంభించిన ఎమ్మెల్యే నాగిరెడ్డి



గాజువాక: జీవీయంసీ 62వ వార్డులో ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాలను గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కోసం జాతి పిత మహాత్మాగాంధీ ఎన్నో కలలు కన్నారని, వాటి సాకారం కోసమే గ్రామ, వార్డులో సచివాలయాలను ముఖ్యమంత్రి జగన్ ఏర్పాటు చేసారని, వాటిని గాంధీజయంతి నాడు ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయలలో సుమారు 4లక్షల ఉద్యోగాలను యువతకు కల్పించి నిరుద్యోగ యువత కళ్ళల్లో ఆనందాన్ని నింపిన ఘనత వైయస్‌జగన్‌కే దక్కుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలను లబ్దిదారులకు చేరవేయడానికి ఈ సచివాలయాలు కేంద్రబిందులవుతాయని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలకు ఎంపికైన ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అవినీతిని అరికట్టేవిధంగా విధులను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోన్-5 జెడ్సీ శ్రీదర్,గాజువాక, పెదగంట్యాడ తహాశీల్దార్లు బి.చిన్నకృష్ణ, బి. సత్యవతి, జీవీయంసీ అధికారులు, సిబ్బంది, వైకాపా నేతలు తిప్పల దేవన్‌రెడ్డి, బి.యన్.పాత్రుడు, ఎం.పరదేశి, వెంకటరావు, మంత్రిరాజశేఖర్, యువశ్రీ, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావుకు ఘన సత్కారం



సింథియా: మహాత్మాగాంధీ జయంతి ని పురష్కరించుకొని దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వర, వెంకటసాయి దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షుడు సింగుపల్లి శ్రీనివాసరావును జాతీయ సేవ పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి, మాజీ కార్పోరేటర్ దాడి సత్యన్నారాయణలు ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛాన్నిచ్చి, శాలువా కప్పి ఘనగంగా సత్కరించారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బుధవారం మల్కాపురం ప్రకాష్‌నగర్‌లోని దివ్యాంగుల సంఘం కార్యలయంలో జరిగిన ఈ కార్యక్రంలో ముఖ్యఅతిథిగా మాజీ కార్పోరేటర్ డిఎస్ఎన్, విశిష్ట అతిథిగా జాతీయ సేవ పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపుతూ, వారి సేవకు అంకితమైన సంఘం అధ్యక్షుడు సింగుపల్లి శ్రీనివాసరావు సేవలను కొనియాడారు. దివ్యాంగుడైన శ్రీనివాసరావు తోటి దివ్యాంగుల సమస్యలను తన సమస్యగా పరిగణించి ఆహర్నిషలు వారికి అనేక రకాలుగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడం గొప్పవిషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.శ్రీనివాసరావు, భీశెట్టి వెంకట్రావ్, బి.కుమార్, ఎం.వి.వి.రవి, సావిత్రి, శ్రావిణి, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత పాలనకే గ్రామ సచివాలయాలు



రావులపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అవినీతి రహిత పాలనను అందించేందుకు గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టినట్లు రాష్ట్ర పియుసి చైర్మన్, శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. బుధవారం ఎమ్‌పిడిఓ పి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కాలువ అవతల వడ్డీల కాలనీలో అంగన్‌వాడీ భవనంలో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ ప్రారంభ కార్యక్రమానికి చిర్ల జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ముందుగా మహాత్మా గాంధిజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# మన కాలనీలను మనమే శుభ్రపర్చుకుందాం

## - స్వచ్ఛభారత్‌గా తీర్చిదిద్దుదాం..




సింథియా: మనకాలనీలను, పరిసరప్రాం తాలను మనమే శుభ్రపర్చుకొని, స్వఛ్చకాల నీలుగా మార్చుకుందాం, తద్వారా స్వఛ్చభారత్ కల సాకారం చేద్దామని శ్రీనివాసనగర్ (వెస్ట్) రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోషియోషన్స్ (ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోషియోషన్ అనుబంధ సంస్థ) అధ్యక్షులు కె.రామకృష్ణంరాజు పిలుపు నిచ్చారు. బుధవారం మహాత్మాగాంధీ 150 జయంతి సంధర్భంగా శ్రీహరిపురం మహాత్మాగాంధీ కాంప్లెక్స్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి పిత మహాత్మాగాంధీ చేసి చూపించారని మనం కూడా చేసి జీవీయంసీకి సహకరిద్దామన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజానికి మనమందరం కృషి చేయాలని, వర్షం నీటిని వృదా కాకుండా ఇంకుడు గోతులు ఏర్పాటు చేయాలని, తడి, పొడి చెత్తను వేరు చేసి జీవీయంసీ అందజేయాలని, మనవరినరప్రాంతాలను, కాలనీలను శుభ్రంగా ఉంచకొని, పర్యావరణ పరిరక్షణకోసం మొక్కలు నాటి ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందడమే కాకుండా ఆరోగ్యవంతమైన భారత్ ను సాధించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జింకు ఆంజినేయస్వామి ఆలయ పూర్వపు చైర్యపర్సన్ కొత్తపల్లి ప్రభావతి, భవననిర్మాణకార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడు అర్దాల రాము, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాత్యాయని అమ్మగా

## శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారు



పెందుర్తిః విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు మరియు ఉత్తరపీఠాధిపతి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి ఆశీస్సులతో విశాఖ శ్రీ శారదాపీఠ ప్రాంగణంలో గల శ్రీ శారదా స్వరూప రాజ శ్యామలా శరన్నవరాత్రి మహూత్సవాలు గురు వందనంతో ప్రారంభమయ్యాయి. ముందుగా గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచన కార్యక్ర మాలను పూజ్య స్వామివారు ప్రారంభించారు. మండపారాధనాది కార్యక్రమాలు కూడా శాస్త్రోక్తంగా పండితులు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారు శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారికి విశేషాభిషేకం నిర్వహించారు. అలాగే ఉదయం నుంచి చండీహూమం, శ్రీచక్రార్చన అత్యంత వైభవోపే తంగా నిర్వహించారు. శ్రీ శారదా స్వరూప రాజాశ్యామలా అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిగా భక్తులను అనుగ్రహించారు. సాయంత్రం వందలాది మంది మహిళలు కుంకుమ పూజలలో పాల్గొన్నారు. అనంతరం పూజ్యస్వామివారు అమ్మవారికి ఏకదశహారతులు ఇచ్చారు. కార్యక్రమాలలో భాగంగా తిరుమల తిరుమతి ట్రస్టు సభ్యులు ఎన్. సుబ్బారావుతో పాటుగా పీఠం ట్రస్టీలు డి.నరసింహారెడ్డి మరియు రొబ్బి శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే అశేషంగా తరలి వచ్చిన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారి శరన్నవరాత్రి మూత్సవాలలో భాగంగా తేది. 5.10.2019న మూల నక్షత్రం సందర్భముగా ఉదయం 8 గంటలకు సామూహిక అక్షార భ్యాసములు మరియు విద్యార్థినీ విద్యార్థులచే సరస్వతీ పూజ నిర్వహించబడునని పీఠ నిర్వాహకులు పేర్కొన్నారు.

# గీతం స్థాపనకు మహాత్మా గాంధీ స్ఫూర్తి

## డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి వర్ధంతి సభలో వక్తలు



సాగర్‌నగర్ః గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (గీతం) విద్యాలయాన్ని స్థాపించడానికి స్వర్గీయ ఎమ్.వి.వి.ఎస్.మూర్తికి మహాత్మా గాంధీ స్ఫూర్తి అని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం తేది: 02-10-2019న జరిగిన డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి ప్రధమ వర్ధంతి సభలో ప్రముఖులు వెల్లడించారు. గీతం అవరణలోని డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి విగ్రహం వద్ద నివాళులర్పించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తగా, ఉంటూ రాజకీయ రంగంలోకి అడుగుపెట్టిన డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి గాంధీ కలలు కన్న భారతదేశాన్ని నిర్మించాలంటే బలమైన విద్యావ్యవస్థ ఉండాలని భావించే వారని, అందుకే గాంధీ పేరిట మూడు దశాబ్దాల కిందటే గీతంను ప్రారంభించారని తెలిపారు. గాంధీ మార్గాన్ని ప్రభావ వంతంగా చాటడానికి గీతం కేంద్ర బంధువు కావాలని డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి భావించే వారని అందుకే కోట్లాది రూపాయల వ్యయంతో గీతంలో స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్‌ను ప్రారంభించారని తెలిపారు.

గీతం అద్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి పారిశ్రామిక,రాజకీయ, విద్యారంగాలలో డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి తనదైన ముద్ర వేశారని పేర్కోన్నారు. జీవితంలో విజయాలను, అపజయాలను సమంగా స్వీకరించడం, అంకితభావం, కష్టపడే తత్వం డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి నుంచి నేర్చుకోవలసిన విషయాలన్నారు. ఎంత కష్టం అయినా గాంధీ మార్గంలో డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి సాగించిన ప్రయాణాన్ని గీతం కొనసాగిస్తుందన్నారు. కార్యక్రమంలో గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ తదితరులు పాల్గోని ప్రసంగించారు.



కార్యక్రమానికి గీతం కార్యదర్శి బి.వి.మోహన్‌రావు, సంయుక్త కార్యదర్శి ఎమ్.భరద్వాజ్, డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి కుమారులు ఎమ్.రామారావు, ఎమ్.లక్ష్మన్‌రావు హజరై స్మృతివనం వద్ద అంజలి ఘటించారు. అలాగే పెద్దఎత్తున నగర ప్రముఖులు తరలివచ్చారు. పార్లమెంట్ సభ్యుడు ఎమ్.వి.వి.సత్యనారాయణ, రాష్ట్రా శాసన మండలి ఛైర్మన్ షరీఫ్ మహమ్మద్ అహ్మద్, శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ, వాసుపల్లి గణేష్ కుమార్, గణబాబు, ఎమ్ఎల్‌సి మాధవ్, విఆర్‌ఎమ్‌డిఎ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, ప్రముఖులు రెహమాన్, దాడివీరభద్రరావు, కొణతాల రామకృష్ణ, , వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గోని డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తికి నివాళులర్పించారు.

## బ్రహ్మోత్సవాలలో భాగంగా

# శ్రీవారికి సింహవాహన సేవ



తిరుమల : శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు మలయప్పస్వామికి సింహవాహన సేవ వైభవంగా నిర్వహించారు. తిరుమాడ వీధుల్లో యోగ నృసింహుడిగా సింహవాహనంపై స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. సింహవాహనంపై ఆ దేవదేవుని వైభవాన్ని చూసి భక్తులు పులకించిపోయారు . దుష్టజన శిక్షణకు, శిష్టజన రక్షణకు సంకేతం సింహ వాహనం. జగన్నాయకుడి అవతారాల్లో నాలుగోది. నృసింహ అవతారం. సింహబలమంత భక్తిబలం కలిగి ఉన్నవారికి స్వామి అనుగ్రహం లభిస్తుందని భక్తుల నమ్మకం. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ముత్యపు పందిరి వాహనంపై స్వామి వారు విహరించనున్నారు.

# విశాఖపట్నంలో సరికొత్త మినీ ఎస్యూవీ ఎస్-ప్రెసో ఆవిష్కరణ

- ఆవిష్కరించిన వరుణ్ మారుతి
- సింబయాసిస్ టెక్నాలజీస్ సిఇఓ నరేష్ కుమార్




విశాఖపట్నం: మారుతీ సుజుకి కంపెనీ మినీ ఎస్యూవీ (స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్), ఎస్-ప్రెసోను విశాఖ మార్కెట్లోకి సింబయాసిస్ టెక్నాలజీస్ సిఇఓ నరేష్ కుమార్ విడుదల చేసారు. ఈ మినీ ఎస్యూవి ధర రూ. 3.69 లక్షల నుంచి రూ. 4.91 లక్షల రేంజ్ (ఎక్స్ షోరూం ధరలు) లో ఉన్నాయి. స్టాండర్డ్ సహా మొత్తం నాలుగు వేరియంట్లు, ఆరు రంగుల్లో ఈ కారు లభ్యమవుతోంది. ఈ కారు లీటరుకు 21.7 కి.మీ. మైలేజ్ ఇస్తుంది. ఇది బిఎస్ (భారత్ స్టేజ్)-సిక్స్ పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా రూపొందించబడింది. ఈ కారు మాన్యువల్ (5 గేర్లు), ఆటో గేర్ షిఫ్ట్ (ఏజిఎస్) ఆప్షన్లలో లభిస్తుంది. డ్యూయల్ ఎయిర్ బ్యాగ్స్, ఏబిఎస్ (యాంటీ - లాకింగ్ సిస్టమ్) లిమిటర్స్, రియర్ పార్కింగ్ అసిస్ట్ సిస్టమ్, హైస్పీడ్ వార్నింగ్ అలర్ట్, రివర్స్ పార్కింగ్ సెన్సార్లు తదితర బద్రతా ఫీచర్లు ఉన్నాయి.

ట్విన్ ఛాంబర్ హెడ్ ల్యాంప్స్, సిగ్నేచర్ సి షెడెడ్ టెయిల్ ల్యాంప్స్, బాడీ కలర్డ్ బంపర్స్ ఓఆర్‌ఏఎమ్స్ వంటి ఫీచర్లున్నాయి. ఇక ఇంటీరియల్ విషయానికి వస్తే ఆడియో, వాయస్ కంట్రోల్స్‌తో కూడిన మల్టీ ఫంక్షన్ స్టీరింగ్ వీల్, 7 అంగుళాల స్మార్ట్ ప్లే స్టుడియో టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్ మెంట్ సిస్టమ్ తదితర ప్రత్యేకతలున్నాయి. ఈ కార్యక్రమంలో వరుణ్ మారుతి జనరల్ మేనేజర్ అబ్బాస్, సిబ్బంది మరియు కష్టమర్లు పాల్గొన్నారు.



# లక్ష గాజులతో కనక మహాలక్ష్మికి అలంకరణ

బురుజుపేటః విశాఖ నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములలో భాగంగా బుధవారం ఉదయం శ్రీ అమ్మవారు గజలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ అమ్మవారికి లక్ష గాజులతో పూజ జరిగినది. అనంతరం శ్రీచక్ర నవావరార్ణార్చన జరిగినది.

ఈ అలంకరణ దాతలు దండు వెంకట సీతారామరాజు, ఛైర్మన్, గంగవరం పోర్ట్ వారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్ని దర్శించుకొన్నారు. గురువారం నాడు సంతానలక్ష్మి అలంకారములో అమ్మవారు దర్శనమిచ్చేదరు. అలాగే అమ్మవారి లక్ష తులసి పూజ నిర్వహింపబడును.

ఈ కార్యక్రమంలో ఆలయ ఉపకమీషనర్ కార్యనిర్వాహణాధికారి ఎన్.వి.ఎస్.ఎన్. మూర్తి, పర్యవేక్షకులు ఎన్.వి.వి.ఎస్.ఎస్.ఏ.ఎన్. రాజు, పి. శ్రీనివాస్, ఏ. త్రిమూర్తులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

**గమనిక:**

శ్రీ దేవి శరన్నవరాత్రులు సందర్భంగా ఉ. 9.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం..ల వరకు రోజుకొక అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చేదరు, ఈ సమయంలో భక్తులకు గర్భాలయ ప్రవేశం లేదు. భక్తులు గమనించి సహకరించమనవి. యదావిధిగా ఉదయం 5.00 గం.లకు పంచామృతాభిషేకం, ప్రతి శుక్రవారం జరుగు క్షీరభిషేక సేవ ఉదయం 7.00 గం.ల నుండి 8.00 గం.ల వరకు మరియు సాయంత్రం 6.00 గం.లకు పంచామృతాభిషేకం నిర్వహించ బడును. ఉదయం 8.00 గం.ల నుండి 9.00 గం.లవరకు శరన్నవరాత్రులలో శ్రీ అమ్మవారి అలంకరణ చేయు సమయమునందు దర్శన ములు నిలిపివేయబడును. ఈ విషయాన్ని యావ న్మంది భక్తులు గ్రహించి సహకరించ ప్రార్ధన.

**సాంస్కృతిక కార్యక్రమము:**

సాయంత్రం గం. 6.30 ని.లకు ఏం. వెంకటేశ్వరులు, అన్నవరం వారిచే బుర్రకథ భక్తులను ఏంతగానో అలరించింది. ఈ కార్యక్రమములో భాగంగా గురువారం కె. సింహాచలం, విశాఖపట్నం వారిచే భక్తిరంజనీ నిర్వహించబడును.




# మొదటి రోజు మ్యాచ్‌కు వాన గండం

- విశాఖ టెస్ట్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్
- శుభారంభాన్ని ఇచ్చిన ఓపెనర్లు
- 'శత'గ్గొట్టిన రోహిత్ శర్మ
- నేడు రెండో రోజు ఆటకు సిద్ధమవుతున్న ఇరు జట్లు




మధురవాడః భారత్ - సౌత్ ఆఫ్రికా జట్ల మధ్య విశాఖ పోతినమల్లయ్యపాలెం క్రికెట్ స్టేడియంలో మొదటి టెస్ట్ బుధవారం మొదలైంది. ప్రపంచ కప్ తరువాత భారత్‌తో ఆడుతున్న మొదటి టెస్ట్ ఇదే. అంతేకాదు ఏడాది కాలంలో ఆడుతున్న మొదటి టెస్ట్ కూడా ఇదే కావడం విశేషం. సౌత్ ఆఫ్రికా వంటి బలమైన జట్టుతో జరుగుతున్న మ్యాచ్ కావడంతో సర్వత్రా క్రీడాభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఇక టాస్ గెలిచి భారత్ బ్యాటింగ్ ను ఎంచుకుంది. వన్డే,టి 20 స్పెషలిస్ట్ రోహిత్ శర్మ ఓపెనర్‌గా రావడంతో విశాఖ స్టేడియంలో సందడి వాతావరణం నెలకొన్నది.

*భారత్ టీంః* విరాట్ కోహ్లీ (కెప్టెన్), అజింక్యా రహానె (వైస్‌కెప్టెన్), మయాంక్ అగర్వాల్, రోహిత్‌శర్మ, ఛతేశ్వర్ పుజారా, హనుమ విహారి, వృద్ధిమాన్ సాహా (కీపర్), జడేజా, అశ్విన్, ఇషాంత్‌శర్మ, మహ్మద్ షమి

*దక్షిణాఫ్రికా:* మార్క్రమ్, ఎల్గర్, డి.బ్రున్, బువుమా, డుప్లెసిస్ (కెప్టెన్), డికాక్ (కీపర్), ఫిలాండర్, ముతుసామి,కేశవ్ మహారాజ్, డేన్‌పైత్, రబాడ

**మ్యాచ్ కు వరుణుడు ఆటంకం**

భారత్ ,సౌతాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌కు వరుణుడు అంతరాయం కలిగించాడు. మ్యాచ్ ఆగిన సమయానికి రోహిత్ శర్మ 115 పరుగులు, మయాంక్ అగర్వాల్ 84 పరుగులు చేసి అజేయంగా ఉన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com